నేటి దినపత్రిక 18వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 29 జనవరి 2025 | పేజీలు 16

## వైసీపీ గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన యాత్ర..

# యువగళం..

**అరాచక ప్రభుత్వాన్ని గద్దె దింపి.. ప్రజా ప్రభుత్వానికి మార్గం వేసింది..**

**యువగళం పాదయాత్రకు రెండేళ్లైన సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత..**



**తాడేపల్లిలో కూర్చుంటే పరిశ్రమలు రావు!.. దావోస్ లాంటి పర్యటనలు అవసరం..**

**రాష్ట్రానికి బంగారు భవిష్యత్ కళ్ల ముందే కనిపిస్తోందన్న పరిటాల సునీత..**

రామగిరి మేజర్ న్యూస్: సరిగ్గా రెండేళ్ల క్రితం నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆయన పాదయాత్ర చేపట్టిన రోజే వైసీపీ ఓటమి ఖాయమైందన్నారు. యువగళంకి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ఆమె అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అరాచకాలతో.. అంతటా భయం, ఆందోళన కమ్ముకున్న సమయంలో యువగళం పాదయాత్ర అందరిలో ధైర్యం నింపిందన్నారు. 2023 జనవరి27న ప్రారంభమైన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మవ

మిగతా 2లో



# సూపర్‌లో మళ్లీ గందరగోళం

- **తీరు మార్చుకోని అధికార యంత్రాంగం**
- **పేద రోగుల బాధలు పట్టని వైనం**
- **తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రోగులు వారి బంధువులు**
- **కనికరమే లేని వైద్య బృందం**
- **పత్తా లేని అధికార యంత్రాంగం**



నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మంగళవారం మరోసారి ఓపి కోసం వచ్చిన రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఇటీవల 'నేటి దినపత్రిక సూర్య' కథనం ప్రచురించినప్పటికీ తమ తీరుని మార్చుకోని అధికారులు తమ నిర్లక్ష్య ధోరణితో రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

■ అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్



ఇందుకు నిదర్శనం మంగళవారం ఉదయం గంట పాటు విద్యుత్ సరఫరా ఆగిపోయింది. దీంతో ఓపి పూర్తిగా స్తంభించి పోవడంతో దాదాపుగా రెండు గంటల వరకు ఎలాంటి లావాదేవీలు కొనసాగక పోవడంతో అక్కడి రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం ఒక్కరంటే ఒక్కరు కూడా లేకపోవడంతో పరిస్థితి పూర్తి చేయి దాటిపోయింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితికి నిదర్శనంగా ఉందంటే రాష్ట్రంలో వైద్య సేవల అంశం ఏ ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతుంది.

### గుణపాఠం నేర్వని అధికార యంత్రాంగం

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోగులకు ఓపి అందించే క్రమంలో పడుతున్న బాధల గురించి నేటి దినపత్రిక అత్యంత విశ్వసనీయంతో వివరాలతో కథనాన్ని ప్రచురించింది. కానీ చుట్టపు చూపుగా వచ్చిన అధికార యంత్రాంగం వాటి నుంచి ఎలాంటి గుణపాఠాన్ని నేర్చుకోకుండా రోగుల పాలిట శాపంగా మారారు.

మిగతా 3లో



**10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో**

## వంద శాతం ఫలితాలు సాధించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : రానున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించాలని, ఇందుకోసం ప్రిన్సిపల్స్ కష్టపడి పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో కేజీబీవీ, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేజీబీవీ, మోడల్ స్కూల్స్‌లలో యుడైస్ ని ప్రాపర్ గా అప్డేట్ చేయాలన్నారు. ఆయా పాఠశాలల్లో ప్రవర్తన తేడాగా ఉన్న వారిని, సోషల్ ఇష్యులు, ఎమోషనల్ ఇష్యులు, డెవలప్మెంట్ ఇష్యులు, కాలాస్టిక్, లాంటి రకరకాల సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించి, లోపాలు ఉంటే వారికి నిర్ధారణ పరీక్షలు చేయించాలన్నారు. పరీక్షలు అనగానే విద్యార్థుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తొలగించాలన్నారు. ప్రిన్సిపల్స్ అందరూ కేవలం ఉపాధ్యాయుల పాత్ర కాకుండా నాయకత్వ పాత్ర పోషించాలని, పిల్లలతో ర్యాంకులు తెప్పించేలా సాధన చేయించాలన్నారు. విజయానికి ఎలాంటి

మిగతా 3లో



# తప్పుదోవ పట్టిస్తున్నారు

**గుండి గాని పల్లి భూమి వ్యవహారంలో ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు**

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్

జిల్లాలోని గుండి గాని పల్లి గ్రామంలో సర్వే నంబర్ 554 3 బి, 7 బీ 3, 554 3 బీ 1 బీ , 554-1 ఏ అంశానికి సంబంధించి జిల్లా కలెక్టర్ తో పాటుగా రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించే విధంగా

02

## నీటి ఊట.. వీధులన్నీ

# రోత రోత..

**వర్షాలు అధికంగా కురిస్తే ఎక్కడైనా నీటి ఊటలు సాధారణంగా వస్తుంటాయి. వర్షాకాలం పూర్తయి చలికాలం వచ్చి రెండు నెలలు అవుతున్నా అక్కడ మాత్రం నీటి ఊట ఆగడం లేదు.. జనానికి ఇబ్బందులు తప్పడం లేదు. ప్రకృతి విపత్తు కాదు ఇది బ్యూరో క్రాట్స్ మేడ్ నీటి ఊట. రెండు నెలల నుంచి ఏకధాటిగా నీరు వీధుల్లో పారుతుండడంతో అడుగు బయటకేయాలంటే జనం అసౌకర్యానికి గురవుతున్నారు. ఎలావుంద నీటిలో దోమలు అభివృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నాం మహాప్రభో మహా మొర ఆలకించండి అని నెత్తి నోరు మొత్తుకుంటున్నా అధికార గణానికి చీమకుట్టినట్లు కూడా అనిపించడం లేదు.**

బుక్కపట్నం మేజర్ న్యూస్

అడుగు బయటకేయాలంటే భయపడుతున్న జనం...

ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం పై స్థానికుల ఆగ్రహం







04

## బెలుగుప్పలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మహిళలు మోసపోకుండా జాగృతం చేసేందుకు న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు రిసోర్స్ పర్సన్స్ అడ్వకేట్లు తెలిపారు బెలుగుప్ప రవితేజ మండల సమైక్య భవనంలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజ్ఞాన సదస్సులో రిసోర్స్ పర్సన్ అడ్వకేట్ లు పార్థసారథి, దాదా కలందర్, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్ఐ శివ, ఏపిఎం సురేఖ, మండల సమైక్య అధ్యక్షురాలు భాగ్యమ్మ పాల్గొని అనంతరం మాట్లాడుతూ ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు మండలాల్లో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకించి మహిళల గృహహింస, వరకట్న వేధింపులు, మహిళల అపహరణ, యాసిడ్ దాడులు మానభంగాలు, జరగకుండా మహిళలు జాగ్రత్త గా ఉండేందుకు న్యాయ విజ్ఞాన సదస్సు అవస్యకత అన్నారు. ప్రధానంగా మహిళల చట్టాలను గురించి వారు వివరించారు మహిళ చైతన్యవంతురాలు అయినప్పుడే కుటుంబం, సమాజం సౌభాగ్యవంతంగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## చురుగ్గా రీ సర్వే పైలెట్ ప్రాజెక్టు పనులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే పైలట్ ప్రాజెక్టు పనులు చురుగ్గా సాగుతున్నాయి. రీ సర్వేలో భాగంగా మండలం నుంచి ఎంపికైన వ్యాసాపురం పొలాల్లో మంగళవారం రి సర్వే పైలట్ ప్రాజెక్ట్ పనులు కొనసాగాయి. ఈ సందర్భంగా మండల సర్వేయర్ రత్నాకర్ బాబు మాట్లాడుతూ రీ సర్వే పైలట్ ప్రాజెక్ట్ పనుల్లో భాగంగా ఇప్పటివరకు 409.01 ఎకరాల్లో సర్వే పనులు పూర్తి అయినట్లు వెల్లడించారు. రెవెన్యూ పరిధిలో 2618.85 ఎకరాల్లో రీ సర్వే పనులు చేయాల్సి ఉందని చెప్పారు. ప్రతిరోజు ఐదు బృందాలు రిసర్వే పనుల్లో పాల్గొంటున్నట్లు గుర్తు చేశారు. ప్రతి బృందంలో ఇద్దరు గ్రామ సర్వేయర్లు, ఒక విఆర్ఓ, మరొక వీఆర్ఏ ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కొక్క బృందం ప్రతిరోజు 20 ఎకరాల నిర్దేశిత రీ సర్వే పైలట్ ప్రాజెక్టు పనులు చేయాల్సి ఉందన్నారు. రోజువారి రీ సర్వే పనుల వివరాలు ప్రభుత్వానికి చేరుతాయని, సాంకేతికత సహకరిస్తే సాధ్యమైనంత త్వరలో రీ సర్వే పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని మండల సర్వేయర్ రత్నాకర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు వీఆర్వో, వీఆర్ఏ లు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ, సత్యసాయి సేవాసమితి వారి ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాలు

### గైనకాలజిస్టల చేత గర్భ కోశ పరీక్షలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** పశుసంవర్ధక శాఖ మరియు బెలుగుప్ప సత్యసాయి సేవా సమితి వారి సహకారంతో జీడిపల్లి గ్రామ సర్పంచ్ వెంకట నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరంలో ప్రముఖ పశు వైద్య గైనకాలజిస్ట్ లు రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టరు పున్నయ్య మరియు డాక్టర్ టీ.వి.సుధాకర్ గర్భకోశ పరీక్షలు చేసి, చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ వారు పశువులకు గొర్రెలకు మేకలకు ఉచితంగా నట్టల మందు, డి వార్మింగ్ టాబ్లెట్లు, గోమార్ల మందు పంపిణీ చేశారు. బెలుగుప్ప సత్యసాయి సేవా సమితి వారు పశువులకు మినరల్ మిక్చర్ క్యాల్షియం టానిక్లు విటమిన్ ఇంజక్షన్లు ఉచితంగా పరపర చేశారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ గొడ్డు మోతు సమస్యలతో ఉన్న ఆవులకు, గేదెలకు హార్మోన్ ఇంజక్షన్ లు ఉచితంగా ఇచ్చారు. ఆవులు గొర్రెలు మేకలు ఎద్దులకు మందులు సరఫరా చేసి, అనారోగ్యంగా ఉన్న వాటికి చికిత్స చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస గుప్తా, కృషి విజ్ఞాన కేంద్రం కళ్యాణదుర్గం వారు డాక్టర్ హరిణి, పశువైద్యులు డాక్టర్ స్రవంతి, సత్యసాయి సభ్యులు అనంతపురం సత్య సాయి సేవ సమితి జిల్లా అధ్యక్షులు రామచంద్రమూర్తి, జిల్లా కన్వీనర్ నరసింహ, బెలుగుప్ప సత్యసాయి సేవ సభ్యులు ఓం ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, హనుమంతప్ప, పశు సంపద కలిగిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ నిధులతో... రాయంపల్లి రోడ్డు మరమ్మతు పనులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నుంచి రాయంపల్లి మీదుగా నెరమెట్లకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలు ఏర్పడి వాహన రాకపోకులకు తీవ్రమైన ఇబ్బందులు నెలకొనడంతో మండల పరిషత్ నిధులతో రహదారి మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి వశికేరి మహేష్, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు తెలిపారు. మండల పరిధిలోని రాయం పల్లి ప్రధాన రహదారికి మరమ్మత్తు పనులు చేపట్టగా తెదేపా నాయకులు రేగాటి నాగరాజు క్షేత్రస్థాయిలో గ్రావెల్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల ఫిబ్రవరిలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాయంపల్లిలో పర్వతేశ్వర స్వామి గ్రామోత్సవం జరగనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామోత్సవానికి రాయంపల్లి , నేరమెట్ల, వ్యాసాపురం గ్రామస్తులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారని గుర్తు చేశారు. ప్రధాన రహదారి పొడవునా గుంతలు ఏర్పడి అధ్వానంగా ఉండడంతో తాత్కాలిక మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకోవడంతో ఆయన స్పందించి రూ. 2.లక్షల మండల పరిషత్ నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. దీంతో ఉరవకొండ పట్టణ శివారు నుంచి రాయంపల్లి పర్వతేశ్వర స్వామి ఆలయం వరకు రహదారి మరమ్మత్తు పనులకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ప్రధాన రహదారి వెంబడి ఏర్పడిన గుంతలకు ట్రాక్టర్ ద్వారా గరుసు తరలించి చదును చేయించినట్లు తెలిపారు. ప్రధాన రహదారికి మరమ్మత్తు పనులు చేపట్టడంతో రాయంపల్లి, నేరమెట్ల, వ్యాసాపురం గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. రోడ్డు మరమ్మతు పనులకు నిధులు మంజూరు కు కృషి చేసిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు, తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు స్థానికులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాసాపురం సర్పంచ్ సీతారాములు, మీనాక్షి గౌడ్, గుత్తేదారు మచ్చప్ప, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎడ్విన్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుదోవ పట్టిస్తున్నారు

▸▸ మొదటి పేజీ తరువాయి



వ్యవహరిస్తున్నారని బాధితుడు సతీష్ మంగళవారం సాయంత్రం మీడియా ద్వారా వివరాలను వెల్లడించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసిన ఏ రమేష్ ఆదిశేషయ్యలు తప్పుడు వ్యవహారంతో ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తమ తల్లి పేరు మీద కేవలం 7.66 ఎకరాల పొలం ఉందని అయితే పది ఎకరాల పొలం ఉన్నట్లు తప్పుడు వ్యవహారాన్ని నడుపుతున్నారని తెలిపారు. గతంలో తాను తన ఆధీనంలో ఉన్న పది ఎకరాల పొలంలోని 6.54 ఎకరాల పొలాన్ని తాను అమ్మినట్లుగా చెబుతున్నారని అయితే కొన్ని అమ్మిన పొలానికి సంబంధించి అతను సాక్షి సంతకం ఎలా వేశాడు అంటూ ప్రశ్నించారు. ఈ అంశంపై మంగళవారం గుమ్మఘట్ట మండల తహసిల్దార్ ను కలిసి ఈ వ్యవహారంలో నిజానిజాలను తేల్చాలని విన్నవించడం జరిగిందని తెలిపారు. కేవలం తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించేలా రమేష్ అనే వ్యక్తి వ్యవహరిస్తున్నాడని తెలిపారు. దీంతోపాటుగా తన పిల్లనిచ్చిన మామకు 5 ఎకరాల పొలాన్ని అమ్మాడని తెలిపారు. తాను ప్రస్తుతం తన తండ్రి ఆస్తి ద్వారా వచ్చిన భూమిని ధారాదత్తంగా తీసుకునేందుకు హట్రా చేసి ఇలాంటి వ్యవహారాన్ని కొనసాగి స్తున్నాడని ఆరోపించారు. ఈ భూమి వ్యవహారంపై గతంలో కూడా తాము కలెక్టర్ ను కలిసి విన్నవించామని అయితే ఈ వ్యవహారం కోర్టులో ఉండగానే ఎలాంటి ఇబ్బంది కలగకుండా భూమిని తన మామకు అమ్మేశాడని ధ్వజమెత్తారు. తాను ఎలాంటి తప్పు వ్యవహారానికి పాల్పడలేదని కేవలం తన సోదరుడు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ మొత్తం భూమిని తన పేరు మీద తన భార్య పేరు మీద మార్చుకున్నాడని ధ్వజమెత్తారు. ఈ భూ వ్యవహారంలో తాను తన అక్కచెల్లెళ్ల తో కలిసి న్యాయమైన పోరాటం చేస్తున్నానని తెలిపారు. మొత్తం వ్యవహారంలో అధికార యంత్రాంగం తో పాటు మీడియా వారిని కూడా తప్పుదోవ పట్టించే విధంగా రమేష్ వ్యవహరిస్తున్నాడు అంటూ తీవ్రంగా ధ్వజమెత్తారు.







## పంట కోతల్లో రైతులు సరైన మెలకువలు పాటించాలి

### హావలిగి, పాల్తూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతులు రబీలో భాగంగా సాగు చేసిన పప్పు శనగ ప్రస్తుతం కోత దశలో ఉందని, రైతులు పంట కోత సమయంలో అవసరమైన మెలుకువలు, జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి లోపాలు తలెత్తకుండా పప్పు శనగ దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లు మండలం పాల్తూరు, హావలిగి గ్రామ పొలాల్లో మంగళవారం ఏవో హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామాల్లో సాగు చేసిన మిరప, మొక్కజొన్న పంటలను రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య పంట కోత సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంగా కంది కొనుగోలు కేంద్రం రెండు రోజుల్లో ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. మార్క్స్ సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు నిర్వహణ జరుగుతుందని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్ రూ. 7550లతో కంది పంట రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పంట వివరాలను ఈ పంటలో నమోదు చేసి ఉండాలని, అదేవిధంగా కొనుగోలుకు సంబంధించి స్థానిక రైతు సేవా కేంద్రంలో తమ వివరాలు రిజిస్ట్రేషన్ చేయించి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది మెర్సీ, ముత్యాలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన యాత్ర..యువగళం..

▸▸ మొదటి పేజీ తరువాయి

మార్పుకు నాంది పలికిందన్నారు. 226 రోజుల్లో 3,132 కిలోమీటర్లు, 2,097 గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిశారన్నారు. మొత్తం 97 నియోజకవర్గాల్లో పాదయాత్ర కొనసాగగా, 90చోట్ల టీడీపీ విజయం సాధించిందని గుర్తు చేశారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గంలో సుమారు 9రోజుల పాటు పాదయాత్ర సాగిందన్నారు. అప్పుడు ఈ రెండు ప్రాంతాల్లో జరుగుతున్న అరాచకాల్ని, ప్రకాష్ రెడ్డి సోదరుల అక్రమాలపై గళమెత్తారన్నారు. జాకీ పరిశ్రమ వెనక్కు వెళ్లిపోవడం, మట్టి మాఫియా గురించి ఆయన చేసిన ప్రసంగాలు ప్రజల్ని ఎంతో ఆలోచింపజేశాయన్నారు. అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేపట్టి, రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చేందుకు అన్ని విధాలా లోకేష్ కృషి చేస్తున్నారని కొనియాడారు.

## తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుంటే పరిశ్రమలు ఎలా వస్తాయి

గత ఐదేళ్లలో జగన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని నిద్రపోయారని.. ఒక ముఖ్యమంత్రే అలా ఉంటే పరిశ్రమలు ఎలా వస్తాయని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రశ్నించారు?. జగన్ తాడేపల్లిలో నిద్రపోతుంటే.. ఆయన ఎమ్మెల్యేలు వచ్చిన పరిశ్రమలను కమీషన్ల కోసం బెదిరించి.?. రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారన్నారు. దావోస్, దక్షణ కొరియా వంటి దేశాల్లో పర్యటించి అన్ని రంగాలకు కలిపి రూ. 11.77 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతమైందని.. దేశంలో అందరూ దీనిని కొనియాడుతున్నారన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఏపీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని.. పరిశ్రమల స్థానకు ఎంతో అనుకూలంగా ఉందని వ్యాపార దిగ్గజాలు నమ్మడంతోనే పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమమైందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా ఐటీ మంత్రి నారాలోకేష్ శ్రమిస్తున్నారన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్, టాటా సంస్థల చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్ ను మెచ్చుకోవడం రాష్ట్రంలో పెట్టుబడి పెడతామని హామీ ఇవ్వడం... చంద్రబాబు విజన్ 2047 విజయాన్ని సూచిస్తోందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పడుతున్న తపన చూస్తుంటే.. రాష్ట్రానికి బంగారు భవిషత్ కళ్ల ముందే కనిపిస్తోందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.

# సూపర్‌లో మళ్లీ గందరగోళం

▸▸ మొదటి పేజీ తరువాయి

పేద రోగులకు తాము సకల సేవలు అందించాలనే నిబంధనలు ఏమీ లేవని నిర్లక్ష్య ధోరణితో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వారు చేస్తున్న నిర్లక్ష్యానికి ఉన్నతాధికారులు కూడా వత్తాసు పలుకుతుండడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న ఈ అంశంలో ఉన్నతాధికారులు కనీసం కలుగజేసకోకపో వడంతో మరింత దౌర్భాగ్యమైన పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతోందని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఓపి కోసం వచ్చిన ఓ మహిళ బృహ తప్పి పడిపోయిన అంశాన్ని నేటి దినపత్రిక సూర్య హెచ్చరించింది. మరోసారి మంగళవారం మరో మహిళ స్పృహ తప్పి పడిపోయిన సంఘటన చోటుచేసుకుంది. ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్న అధికార యంత్రాంగంలో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. వారు తమ నిర్లక్ష్య వైఖరితో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

## విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అంటే కేవలం మాటలలోనే ఆ వ్యవహారం కనిపిస్తుంది. సేవలలో మాత్రం అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితి అక్కడ కనిపిస్తోంది. ఎటు చూసినా నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. మంగళవారం ఉదయం సుమారు గంటపాటు విద్యుత్ సరఫరా ఆగిపోయింది. దీంతో కంప్యూటర్ సిస్టం లకు సంబంధించిన యుపిఎస్ తో పాటుగా జనరేటర్ కూడా పనిచేయకపోవడంతో అక్కడి రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. నిత్యం అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన విధులలో ఉండే సిబ్బంది నిర్లక్ష్యంతో గంట వరకు కనీసం జనరేటర్ కూడా ప్రారంభించే వారు లేకపోవడంతో రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. కంప్యూటర్ లకు సంబంధించిన యుపిఎస్ కూడా గత



వారం రోజుల క్రితం మరమ్మతులకు గురైంది. ఉన్నతాధికారులకు నివేదించిన వారు కనీసం వాటి గురించి పట్టించుకునే పాపాన పోవడం లేదు. దీంతో అక్కడి పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారింది.

## పత్తా లేని అధికార యంత్రాంగం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుసంధానంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి దిక్కే ఎవరూ లేక దౌర్భాగ్యంగా మారింది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి ఉన్నతాధికారులు ఉన్న వారు సరైన సమయంలో రాకపోవడంతో ఆసుపత్రి వ్యవహారం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. వైద్యులే కాక ఉన్నతాధికారులు తోపాటుగా అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది కూడా ఇష్టానుసారంగా తమ విధులను నిర్వహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిని ఆధారంగా చేసుకుని నేటి దినపత్రిక సూర్య కథనాన్ని కూడా ప్రచురించింది. అయినప్పటికీ అధికార యంత్రాంగంలో ఎలాంటి మార్పు లేక పేద ప్రజలంటే తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు ఉన్న సరైన సమయంలో రాక పోవడంతో పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారుతుంది. మంగళవారం ఓపి గందరగోళం నెలకొని ఉన్న ఒక్కరంటే ఒక్క అధికారి కూడా అటుపక్క చూడలేదని తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి. ఈ అంశంలో మరింత దౌర్భాగ్యం గా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ లో భాగంగా రైతుల పండించిన కందులకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఏపీ మార్క్ ఫేడ్ ఆధ్వర్యంలో కందులను సేకరిస్తుందని రైతులు కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పెద్దన్న తెలిపారు. మంగళవారం స్థానిక మార్కె ఫేడ్ కేంద్రం వద్ద కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ పెద్దన్న, ఏవో పృథ్వి సాగర్ రైతులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఏవో మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలు రూ.7550లతో రైతుల నుంచి కందులు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. 12 శాతం లోపు తేమ తప్పనిసరిగా ఉండాలని ధ్యానం సేకరణలో భాగంగా ఖర్చులు రైతులే భరించాలని సూచించారు. రైతులు తమ పంటల వివరాలను ఈ పంటలో నమోదు చేసి ఉండాలని, స్థానిక రైతు సేవ కేంద్రాల్లో వివరాలు నమోదు చేసిన రైతుల ధాన్యాన్ని కొనుగోలుకు అనుమతిస్తామని తెలిపారు. రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించిన 15 రోజుల లోపల రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తారని మార్క్ఫెడ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ సభ్యులు పరమేష్, భాస్కర్, కరుణాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

సూత్రాలు లేవని, విద్యార్థులను నమ్మాలని ప్రతి పిల్లలను ఒకే రకంగా చూడాలన్నారు. బాగా చదువుతున్న వారిని ప్రశంసించాలని, చదవలేని వారిని తిట్టరాదని, ప్రత్యేకంగా వారికి వివరించి చెప్పాలన్నారు. వచ్చే రెండు నెలల పాటు ప్రిన్సిపాల్ అందరూ బాగా పనిచేయాలని, విద్యార్థులందరికి మంచి మార్కులు వచ్చేలా చూడాలన్నారు. పరీక్షల కోసం షెడ్యూల్ ని పెట్టుకొని పని చేయాలన్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపి వారు మంచి మార్కులు సాధించేలా శ్రమ పెట్టి పని చేయాలని ఆదేశించారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, సీఎంఓ గోపాల్, ఏఎంఓ చంద్రశేఖర్ రెడ్డి, కేజీబీవీ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై రైపర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాఘవేంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ( రైపర్) కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో ఇటుకలపల్లి పోలీస్ సబ్ఇన్స్పెక్టర్ విజయ్ , హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున సహకారంతో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం మంగళవా రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఉమా మహేశ్వర రావు , ప్రిన్సిపాల్ డాక్టర్ వై పద్మనాభ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్రరెడ్డి , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి నాగశుభ, అకాడమిక్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మిస్ బండ్లపల్లి చరిత, ఎన్ఎస్ ఎస్ విద్యార్థి అధ్యక్షుడు ఎం కిరణ్ సాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటుకులపల్లి ఎస్ ఐ విజయ్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ట్రిపుల్ రైడ్ చేయకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించ కూడదని, మద్యం సేవించి నడిపితే రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని, వీటికి దూరంగా ఉండాలన్నారు. సైబర్ సెక్యూరిటీ అవగాహన గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 2024 రోడ్డు ప్రమాదాల జాబితా ప్రకారం అనంతపురం 10వ స్థానం లో ఉందని ఎస్ ఐ విజయ్ వివరించారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అందరు హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ చేసేప్పుడు జాగ్రత్త వహించాలని సూచించారు.

# పట్టణంలోని పలు మొబైల్ ఫోన్లు, మొబైల్ యాక్సరీస్ దుకాణాలపై లీగల్ మెట్రాలజీ అధికారుల తనిఖీలు



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** మొబైల్ యాక్సరీస్ ప్యాకేజి వస్తువులపై తయారీదారుని పూర్తి చిరునామా, తయారైన నెల, సంవత్సరం, ఎం.ఆర్.పి (అన్ని పన్నులతో సహా) మరియు వినియోగదారుడు ఫిర్యాదు చేయుటకు ఉండవలసిన పేరు, చిరునామా, ఫోన్ నెంబరు మరియు ఈ మెయిల్ ఐడి తదితర చట్టపరమైన వివరాలు ముదిరించకపోవడము మొత్తం 05 కేసులు నమోదు చేయడం జరిగినది. తనిఖీల లో ఎం. మహమ్మద్ గౌస్, ఇన్స్పెక్టర్, లీగల్ మెట్రాలజీ, కె. మహమ్మద్, టెక్నీకల్ అసిస్టెంట్, పాల్గొన్నారు. లీగల్ మెట్రాలజీ అధికారి ఇన్స్పెక్టర్ మహమ్మద్ గౌస్ వినియోగదారులకు కొన్ని సూచనలు తెలియజేశారు మొబైల్ యాక్సెసరీస్ కొనేటప్పుడు జాగ్రత్తగా ఉండండి తయారీదారుడి పూర్తి చిరునామా, తయారైన నెల, సంవత్సరము, వంటి ముఖ్యమైన వివరాలు ఉన్నాయా అని నిర్ధారించుకోండి ఈ విధంగా మీరు నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేయవచ్చును మరియు మీ హక్కులను రక్షించుకోవచ్చు అని తెలియజేశారు.

# ఉత్తమ అధికారులుగా ప్రసాద్, వెంకటస్వామి





**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండలానికి చెందిన ఇద్దరు అధికారులుకు ఉత్తమ అధికారులుగా 76వ గణతంత్ర వేడుకల్లో జిల్లా కేంద్రంలో ఆదివారం జిల్లా కలెక్టర్, ఉన్నతస్థాయి అధికారుల నుండి ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. పాడి అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని సంక్షేమ ఫలాలు నిజమైన లబ్ధిదారులకు నిజాయితీగా అందించడంలో తనదైనముద్ర వేసుకున్న మండల పశు వైద్యాధికారి ప్రసాద్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా, ఉత్తమ అధికారిక ప్రశంస పత్రాన్ని అందుకొన్నారు. మహిళ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ నిబంధన మేరకు మహిళ సంఘాలకు విరివిగా రుణాలు అందింపచేస్తూ, వాటిని సరైన సమయంలో మహిళలలు బ్యాంకులకు రుణాలను కట్టించడంలో ప్రజలతో మమేకమై పనిచేస్తూన్న మల్లయనూరు వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ (సిసి) వెంకటస్వామి గణతంత్ర దినోత్సవం రోజున ఉన్నతస్థాయి అధికారుల నుండి ఉత్తమ అధికారిగా ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. వారికి ఉత్తమ అధికారులుగా అవార్డు రావడంతో వెలుగు ఏపీఎం సర్దనప్ప, వెలుగు మరియు పశువైద్యాశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# డైమండ్ జూబ్లీ నేషనల్ జంబూరికి తరలి వెళ్లిన జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు




**కుందుర్పి, మేజర్ న్యూస్ :** తమిళనాడులో ఈ నెల 28 నుండి వచ్చే నెల 3వరకు జరుగుతున్న భారత్ అండ్ గైడ్స్ నేషనల్ హెడ్ క్వార్టర్స్ ఆధ్వర్యంలో 75వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా తమిళనా డు రాష్ట్రం తిరుచనాపల్లిలో జరిగే డైమండ్ జూబ్లీ జంబూరి ఉత్సవాలకు అనంతపురం జిల్లా నుండి పదమూడు మంది స్కౌట్స్ విద్యార్థులు, పంతొమిది మంది గైడ్స్ ఉపాధ్యా యులు పాల్గొంటున్నట్లు అనంతపురం జిల్లాస్కౌట్ అండ్ గైడ్ అనంతపురం జిల్లా కార్యదర్శి బొమ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాంబూరి అనేది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ఒకపండుగ లాంటిది. దేశంలో వివిధ రాష్ట్రాల విద్యార్థుల వారి సంస్కృతి సంప్రదయాలు ప్రదర్శన చేస్తారు. మినీ ఇండియాలా 200ఎకరాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనడం చాలా అదృష్టమన్నారు. ఈ క్యాంపుకు ఎంపికైనా ఉపాధ్యాయులు, విద్యార్థులు తరలివెళ్లారు.

# ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించిన పశుసంవర్ధక శాఖ



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం లోని అరుకూరు గ్రామంలో మంగళవారం రోజున పశు ఆరోగ్య శిబిరాన్ని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పశు ఆరోగ్య శిబిరాలు జనవరి 20వ తేదీ నుండి 31 తేదీ వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహించబడుతాయన్నారు. కాబట్టి ఈ మంచి అవకాశాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇంకా పశువులు, గొర్రెలు మరియు మేకలలో వచ్చి సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కలిగి ఉండాలని మరియు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని రైతులకు సూచించారు. పశు ఆరోగ్య శిబిరంలో పశువులకు సాధారణ చికిత్సలు 22, పెద్ద పశువులకు నట్టల నివారణలు 143, దూడలకు 36, గర్భ నిర్ధారణలు 8, మొత్తం 32 మంది రైతులు లబ్ధి పొందినారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది డాక్టర్ శ్రీనివాసులు, ఎల్ఎస్ఏ భాగ్యలక్ష్మి, రామాంజనేయులు, దామోదర్ భవాని, యశోద, రఘు వర్ధన్, రైతులు మరియు స్థానిక టిడిపి నాయకులు పుట్టా నరేష్, కురుగుంట ప్రసాద్, బంది శ్రీరాములు, సుబ్బరాయుడు, కురువ సంగమేశ్, కే మహేష్, ఈశ్వరయ్య, ఓబులమూర్తి, నాగ శేఖర్, చిన్న ఓబన్న, కురువ రామాంజనేయులు, బట్టి సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపిన డా.పత్తి హిమబిందు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఆర్యవైశ్య కుల దైవమైన వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా అనంతపురం టిడిపి పార్లమెంట్ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు వారి కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేష్‌తో కలిసి ధన్యవాదములు తెలిపారు.

## నైపుణ్యతను పెంపొందించుకుంటే మెరుగైన ఉద్యోగ అవకాశాలు

### బిఎస్‌వి డిగ్రీ, పీజీకళాశాలలో ముగిసిన ఎంప్లో ఎబిలిటీ శిక్షణ తరగతులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో ఏపీ ఎస్ఎస్ డిసి, మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ నాంది పౌండేషన్ ఆధ్వర్యంలో తృతీయ సంవత్సరం బీఎస్సీ విద్యార్థులకు ఎంప్లాయబిలిటీ స్కిల్స్ , బీకాం, బిబిఏ విద్యార్థులకు టాలీజియస్‌టి పై గత ఎనిమిది రోజులుగా జరుగుతున్న శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాన్ని పొందడంలో ఎంప్లాఎబిలిటీ స్కిల్స్ అనేవి కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి విద్యార్థి ఎంప్లాఎబిలిటీ స్కిల్స్ పెంపొందించు కోవాలని సూచించారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొని శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా నైపుణ్య శిక్షణా అధికారి పివివి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి శిక్షణా కార్యక్రమా లను ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలని తెలియపరిచారు. అనంతరం శిక్షణా కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఏ.వి.ప్రసాద్ ఏవో. ఏ.శ్రీనాథ్,ప్లేస్మెంట్ అధికారి యస్.సాయి రామ్, ఏపీ ఎస్ఎస్‌డి సినాన్ టెక్నికల్ ఆఫీసర్ కె.నీరజ,మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ నాంది పౌండేషన్ శిక్షణ అధికారులు యస్.మహబూబ్, సుబహాని,యస్.పాశ,యస్.కృష్ణ చైతన్య, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .




## ఉరుసు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న హజరత్ సయ్యాద్ సాలార్ మసూద్ గాజి స్వామి ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొనడం జరిగింది.మసూద్ స్వామికి ముడుపు కార్యక్రమం అందించినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. భక్తిశ్రద్ధలతో స్వామివారికి ముడుపు కార్యక్రమం,చక్కెర చదివింపులు పూర్తి చేశామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శింగనమల నియోజ కవర్గంలోని ప్రజలు,రైతులు సుభిక్షంగా ఉండాలని,కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆ దేవుడిని ప్రార్థించినట్లు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శింగనమల నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా,ఆనందదాయకంగా ఉండాలని ఆ మసూద్ స్వామికి ప్రత్యేక ప్రార్థన నిర్వహించినట్లు తెలియజేశారు.అనంతరం టిడిపి నేత రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో దర్గాలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ పాల్గొనడం జరిగింది. ఉరుసుకు వచ్చిన మసూద్ స్వామి భక్తాదుల కోసం అన్నదానం ఏర్పాటు చేయడం చాలా గొప్ప వాషపమని ఉరుసు కార్యక్రమంలో అన్నదానానికి విరాళం అందించిన దండు శ్రీనివాసులుని ఆమె అభినందించడం జరిగింది. అనంతరం ఉరుసులో ఏర్పాటు చేసిన గాజుల దుకాణంలో ఎమ్మెల్యే శ్రావణశ్రీ గాజులు కొనుగోలు చేసి వేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాగు నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

### ప్రభుత్వాలు మారినా మా సమస్య తీరడం లేదు.

### గంటపాటు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించిన కాలనీ వాసులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వాలు మారుతున్నాయి. ఓట్ల కోసం నాయకులు వస్తున్నారు, హామీలు ఇస్తున్నారు వెళుతున్నారు. అయితే దశాబ్దాలుగా ఉన్న తాగు నీటి సమస్యను మాత్రం పరిష్కరించడం లేదు, పట్టణ పరిసరాల్లో కొండప్రాంతంలో ఉన్నాం, విషపురుగులు వస్తున్నాయి వీధి దీపాలు ఏర్పాటు చేయండి. మహాప్రభో అంటూ పలుమార్లు వేడుకున్నా పాలకులు, అధికారులు కనికరించడం లేదంటూ మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. పట్టణంలోని కణేకల్లు రోడ్డులో వైఎస్సార్ తాగు నీటిపథకం వక్కనే ఎంసీఏ లే అవుట్ 1, లేఅవుట్ 2 ఉన్నాయి. సముద్రం నడిబొడ్డున ఉన్నా తాగునీటి కోసం పరితపించిన చందంగా వీరి పరిస్థితి ఉంది. సుమారు దశాబ్ద కాలం నుండి తాగు నీటి కోసం పరితపిస్తున్నారు. రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగు నీరు లేక ఇబ్బందులు వడుతున్న మహిళలు హక్కుల కోసం పోరాడితే గాని స్పందించరని భావించారు. మూకుమ్మడిగా ఖాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసనకు దిగారు. సుమారు గంటపాటు రాస్తారోకో నిర్వహించి నీరిచ్చి ఆదుకోవాలని నినాదాలు చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు స్పందించి తక్షణమే తాగునీటి సరాఫరాకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా తాగు నీటి సమస్య పరిష్కరించాలని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని విన్నవించినప్పటికీ అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి దీపాలు లేకపోవడంతో సమీపంలోని కొండల్లోని వన్య మృగాలు కాలనీలో సంచరిస్తున్నాయని ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కారని తెలుసుకున్న మున్సిపల్ ఏఈ ప్రదీప్, సీఐ జయానాయక్ అక్కడికి చేరుకున్నారు. నమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని రోడ్డెక్కి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తే ఎలా అని అర్బన్ సీఐ జయానాయక్ ప్రశ్నించారు. వారం లోగా వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తామని, 15 రోజుల్లోగా తాగు నీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపుతామని, అంతవరకు ట్యాంకర్లతో నీటిని సరాఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నమాని ఏఈ ప్రదీప్ హామీ ఇచ్చారు. అయితే మహిళలు రాస్తారోకో విరమించడానికి నసేమిరా అన్నారు. గతంలో ఇలాంటి మాటలు మస్తుగా విన్నామని, ఒకరోజు, రెండు రోజులు తూతూ మంత్రంగా ట్యాంకర్లతో నీటిని సరాఫరా చేసి చేతులు దులుపుకున్న ఘటనలు చాలా చూశామని మహిళలు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కమీషనర్ తో నేను మాట్లాడాను, 15 రోజుల్లో మీ సమస్యలను పరిష్కారం చేస్తాను అంటూ హామీ ఇచ్చారని అర్బన్ సీఐ జయానాయక్ తెలువగా మహిళలు నిరసనను విరమించుకున్నారు.



## నీటి ఊట.. వీధులన్నీ రోత రోత...

▸▸ మొదటి పేజీ తరువాయి

శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి సమీపంలోని బుక్కపట్నం మండల కేంద్రంలో బిఎస్ఎన్ఎల్ కాలనీ మరియు బీసీ కాలనీలో దాదాపు 300 కుటుంబాల నివాసం ఉంటున్నాయి. బుక్కపట్నం చెరువు నుంచి ఆయకట్టు భూములకు నీటిని వదిలిన ఇరిగేషన్ అధికారులు కనీసం కాలువలకు పూడికతీత పనులు కూడా చేపట్టకపోవడంతో ఎక్కడబడితే అక్కడ నీరు పొర్లిపోతోంది. కాలువలు సక్రమంగా లేకపోవడం అక్కడక్కడ చిన్నపాటి గండ్ల కారణంగా బుక్క పట్నం బీసీ కాలనీలోకి నీరు ఉబికి వస్తోంది. నెల రోజులుగా వీధులు మొత్తం నీరు పారుతుండడంతో జనం అడుగు బయటకేయాలంటే ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు చిన్నపిల్లలు వీధుల్లో నడవాలంటే ఎక్కడ జారి కింద పడిపోతామేమోనని భయపడిపోతున్నారు. మా సమస్య పరిష్కరించండి అంటూ స్థానికులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్నా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప అధికార యంత్రాంగం మాత్రం ఆ పక్కకు తొంగి చూడడం లేదు.

### సమస్య పరిష్కరించండి



రెండు నెలల నుండి దారిపొడిన నీరు నువ్వు ఉండడంతో నడవడానికి కూడా ఇబ్బందిగా ఉండి ప్రమాదాలు గురయ్యే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి సమస్యను తీర్చాలని కోరుకున్నారు

**సామకోటి ఈశ్వర్, గ్రామనివాసి**

### ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టరిస్తాం



గత రెండు నెలల నుంచి ప్రభుత్వ అధికారులకు విన్నవంచుకున్న సమస్య తీర్చే పరిస్థితులు లేనందున బుక్కపట్నం తాసిల్దార్ కార్యాలయాన్ని కాలనీవాసులు చే ముట్టడిస్తామని సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు

**బాల అంజి, సిపిఎం ప్రధాన కార్యదర్శి**

### ఇరిగేషన్ అధికారులు స్పందించరేం?

బుక్కపట్నం చెరువు ఆయకట్టుకు నీరు వదలడంతో కాలువలు పూడిక లేక రెండు నెలల నుంచి నీటి ఊట కారణంగా వీధుల్లో నీరు పారుతుండడంతో జనం అనేక ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని రెండవ అతిపెద్దదైన బుక్కపట్నం చెరువు కాలువలు పూడిక తీసేందుకు ప్రభుత్వం దగ్గర నిధులు లేవా, నిధులు ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదా. ఏదేమైనా బీసీ కాలనీలో నీరు పారకుండా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలి.

### మహిళలపై జరిగే అక్రమాలను నివారించడానికి

# మహిళా న్యాయ సదస్సులు

### జిల్లా డిఎల్ఎస్ఏ జడ్జి శివ ప్రసాద్ యాదవ్

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం డిఎల్ఎస్ఎ ఆధ్వర్యంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి డిఎల్ఎస్ఎ జిల్లా జడ్జ్ శివ ప్రసాద్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై జరిగే అక్రమాలను నివారించడానికి మహిళ న్యాయ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళల రక్షణకు రాజ్యాంగం ప్రత్యేకమైన చట్టాలు రూపొందించింది అని తెలిపారు. మహిళల గృహహింస, వరకట్న వేధిపులు, మహిళల అపహరణ, యాసిడ్ దాడులు, మానభంగాలు జరుగకుండా మహిళలు జాగ్రత్తగా ఉండేందుకు న్యాయ విజ్ఞాన సదస్సు ఆవస్యకత అన్నారు. ప్రధానంగా మహిళల చట్టాలను గురించి వారు వివరించారు. మహిళ చైతన్యవంతురాలు అయినప్పుడే కుటుంబం, సమాజం సౌభాగ్యవంతంగా ఉంటుందని వారు తెలిపారు. మహిళలకు ఇలాంటి చట్టాలపై అవగాహన ఎంతో అవసరం అని తెలిపారు. మరియు ప్రతి మహిళ బాలికలు మరియు వికలాంగులు వారి ఆదాయము ఎంత ఉన్నప్పటికీ న్యాయ సేవలను పొందవచ్చునని ఇద్దరు నా రాజీమార్గంలో ఈ కోర్టుకు వెళితే న్యాయమూర్తి వారి కేసును పరిష్కరిస్తారు. ఈ పరిష్కరించిన కేసు తదుపరి ఏ న్యాయస్థానంలో కూడా అప్పీల్ చేయుటకు వీలు ఉండదు అని తెలియజేశారు. ఉచిత టోల్ ఫ్రీ కొరకు వన్ ఫైవ్ వన్ డబల్ జీరో కాల్ చేయవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎల్ఎస్ఎ జడ్జి శ్రీ శివప్రసాద్ యాదవ్, లాయరు హరికృష్ణ, లాయర్లు పద్మజ, ఎంపీడీవో పి కుల్లాయి స్వామి, ఏపీఓ తులసి ప్రసాద్, ఏపీఎం దేవానంద, ఫిలిప్స్ యుఆర్‌డి రాధాకృష్ణ. సిడిపిఓ ఐసిడిఎస్ శ్రీమతి శ్రీదేవి, మండలము నందలి వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలు పాల్గొన్నారు.



## పశు వైద్య ఆరోగ్య శిబిరాల ఆకస్మిక తనిఖీ



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న బస్సు వైద్య ఆరోగ్య శిబిరాలను జిల్లా బస్సు వైద్యాధికారి డాక్టర్ సుబదాస్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా పుట్టపర్తి మండల పరిధిలోనీ వీరంజనేయపల్లి లో డా??.బి. రవినాయక్ పశువైద్యాధికారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. పశు ఆరోగ్య శిభిరాలలో పశువులకు 75 సాధారణ చికిత్సలు, 24 గర్భకోస వ్యాధులకు ,2000 గొర్రెలు, దూడలకు నట్టాల నివారణ కార్యక్రమాలు నిర్వహించదమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి శుభదాస్ ఆకస్మిక తనిఖీ చేసి రైతులకు అందుతున్న పశు వైద్య సేవలను అడిగి తెలుసుకొని పశువైద్య సిబ్బందికి, రైతులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవినాయక్ తో పాటు సిబ్బంది సూర్య ప్రకాష్, తారశంకర్, సాయి కుమార్ ,హిమబిందు, కుల్లాయినాయక్, రైతులు పాల్గొన్నారు.

## ఎన్సిసి 6(ఎ)బి బాయ్స్ కంటింజెంట్ అవార్డు..

### – గణతంత్ర వేడుకల్లో అందజేసిన జిల్లా కలెక్టర్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా 6(ఎ) బెటాలియన్‌కు చెందిన ఎన్‌సిసి క్యాడెట్‌లు బెస్ట్ ఎన్‌సిసి కంటింజెంట్ అవార్డును సాధించడం ద్వారా అపారమైన గర్వాన్ని తెచ్చుకున్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా సన్మానం జరిగింది. ఎన్‌సిసి అధికారులు ఎం. మురళి (ఎస్‌ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల), రామాంజెన్యులు (ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల), జగదీష్ (ఐటిఐ కాలేజీ) క్యాడెట్‌లకు మార్గదర్శకత్వం వహించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ గుర్తింపు క్యాడెట్‌ల అంకితభావం, క్రమశిక్షణను, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ యొక్క విలువలను నిలబెట్టడంలో వారి అధికారుల కనికరంలేని ప్రయత్నాలను నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది, యువ క్యాడెట్‌లు తమ ప్రతిభను , సేవను కొనసాగించడానికి స్ఫూర్తినిచ్చిందని ఎన్సిసి అధికారులు తెలిపారు.

## 30న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కదిరి, మేజర్ న్యూస్: ఈనెల 30న పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ నజిమున్నీసా అధ్యక్షతన నిర్వహిస్తు న్నట్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. సమావేశంలో అజెండాలో పొందు పరిచిన అంశాలు చర్చించి ఆమోదం తెలపడం జరుగుతుందని వివరించారు. సమావేశానికి కౌన్సిలర్లతోపాటు కో ఆప్షన్ సభ్యులు హాజరుకావాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గేమే నాయక్ తాండ పంచాయతీ మొగలి చెట్ల తండాకు చెందిన భూక్యా తులసమ్మ కి అనారోగ్య కారణంగా ప్రైవేట్ హస్పెటల్ లో వైద్య ఖర్చు కావడం తో స్థానిక నాయకులు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సీఎం సహాయ నిధి నుంచి రూ. 37,378 చెక్కును మంగళ వారం ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ సహకారంతో మాజీ మండల కన్వీనర్ శంకర్ నాయుడు, సర్పంచ్ కాంతమ్మ చేతుల మీదుగా బాధి తురాలికి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉత్తన్న నాయక్, మాజీ ఎంపిటిసి శ్రీరాములు నాయక్ , బాబు నాయక్, బూత్ కన్వీనర్ బాలాజీ నాయక్, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, మండల ఉపాధ్యక్షులు జయ కుమార్ నాయక్, మహేష్ నాయక్ సోమశేఖర్ నాయక్ రమేష్ నాయక్, రంజిత్ నాయక్, నరేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

### – ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలం సిద్ధరాంపురం గ్రామపంచాయితీ లోని ఎస్.కొండాపురం గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన సి.సి. రోడ్లను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధి ఎక్కడా చేయలేదని, కూటమి ప్రభుత్వ అధికారం చేపట్టిన 8 నెలల కాలంలోనే వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో సీసీ రోడ్లు మురికి కాలువలు ఏర్పాటు చేయడమైనదని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. తమ సొంత గ్రామపంచాయతీలో కొత్త సిసి రోడ్లను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.టీడీపీ సీనియర్ నాయకులు పసుపుల శ్రీరామ్ రెడ్డి, ఆకుల విజయ్ బాబు నారాయణ రెడ్డి,టీడీపీ మండల కన్వీనర్ అశోక్,ఓబుళపతి, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం, అంగన్వాడీ కేంద్రాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆక్మసిక తనిఖీలు

### – సచివాలయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటోలు ఎక్కడ..?
### – నేను మీ వద్దకు వస్తేనే సమస్యలు చెబుతారా.. ఎమ్మెల్యే ఫైర్
### – పిల్లలకు, గర్భిణీలకందే సరుకులను పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవన్న ఎమ్మెల్యే



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సచివాలయం, అంగన్ వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇవాళ ఉదయం ఆదర్శనగర్ లోని 46వ సచివాలయానికి వెళ్లగా అక్కడున్న సిబ్బంది అప్రమత్తమయ్యారు. సిబ్బంది ఎంతమంది ఉన్నారు ఎంతమంది ఇంకా విధులకు రాలేదన్న అంశాల గురించి తెలుసుకున్నారు. అలాగే కార్యాలయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలు లేకపోవడంపై ఆయన తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చి ఏడెనిమిది నెలలవుతున్నా ఇంకా ఎందుకు ఫోటోలు పెట్టలేదన్నారు. సచివాలయ సిబ్బంది కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా నేను వచ్చినప్పుడు మీరు సమస్యలు చెప్పడం కాదని ముందే ఎందుకు ఇవి నా దృష్టికి తీసుకురాలేదని ఆయన ఫైర్ అయ్యారు. సచివాలయం పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. వాటిని శుభ్రం చేయించాలని సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. ప్రజల సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని వారికి అనునిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి అక్కడ పిల్లల హాజరు శాతాన్ని పరిశీలించారు. కొంతమంది పిల్లలు హాజరు కాక పోవవడంపై ఆయన ఆరా తీశారు. పిల్లలు ఎందుకు హాజరు కావడం లేదన్నారు. పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందించే పౌష్టికాహారం, ఇతర వాటిని క్రమం తప్పకుండా అందించాలని ఇందులో ఎవరైనా చేతివాటం, అక్రమాలకు పాల్పడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, వాల్మికి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, టీడీపి నాయకుడు పతకమూరి రాంప్రసాద్, వన్నూరప్ప, మహబూబ్ భాష, నాగభూషణం పాల్గొన్నారు.

## నిర్ణీత సమయంలో నిత్యావసర వస్తువుల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలి

### – దీపం– 2 పథకం క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలి – జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురము మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా స్థాయి పౌర సరఫరా శాఖ సమన్వయ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అందరూ సిఎస్డిటీలు కూడా అన్ని ఎండియు వాహనములు నిర్ణీత సమయంలో నిత్యావసర వస్తువులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల పరిధిలోని ఎఫ్పీ షాపులను, పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలన్నారు. అలాగే పిడీఎస్ బియ్యం ప్రక్క దారి పట్టకుండా నిఘా ఉంచి అలా చేస్తున్న వారి మీద 6ఏ కేసులు నమోదు చేయాలన్నారు. దీపం 2 పథకం క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలన్నారు. అలాగే గ్యాస్ సిలిండర్ సరఫరా చేసే సమయంలో సరఫరా వ్యక్తులు అదనపు చార్జీలు వసూలు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలా ఎవరైనా వసూలు చేస్తే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత గ్యాస్ ఏజెన్సీల లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నప్పుడు తూకంలో ఎటువంటి తేడా రాకుండా తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రేషన్ షాప్ లకు బియ్యం సరఫరా చేసేటప్పుడు, రేషన్ షాప్ నుంచి రేషన్ కార్డు దారునికి పంపిణీ చేయునప్పుడు తూకంలో ఎటువంటి తేడా లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ లో ఉన్న వే బ్రిడ్జస్ రేపేరి చేయించి సక్రమంగా పని చేయుటకు, డిపో మేనేజర్, పౌర సరఫరా శాఖ వారు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రమేష్ రెడ్డి, సిఎస్డిటీలు, ఎండియు వాహన అధ్యక్షుడు, ఎఫ్పీ షాపు డీలర్ సంఘం అధ్యక్షుడు పాల్గొన్నారు.

# మారని పార్కింగ్ అస్తవ్యస్త వ్యవహారం

### – చలనం లేని అధికారులు – చూస్తున్న కళ్ళు మూసుకున్న వైనం – కార్యాలయం దాటని అధికారులు



**అనంతపురం క్రైం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే ఉన్నతాధికారుల తీరు చలనం లేని బండరాయిగా మారిపోయారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పార్కింగ్ వ్యవహారంతో రోగులు ఇతర సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్న అధికారులలో మాత్రం ఏ మాత్రం చలనం రావడం లేదు. ఎన్నో ఇబ్బందులు పడి రోగులు ఆసుపత్రికి చేరుకుంటే ఇక్కడ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. కనీసం వారి వ్యవహారంలో ఎలాంటి మార్పు రాకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్న నేపథ్యంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం కనికరం కూడా లేకుండా వారి వ్యవహారం ఉంటుందని విమర్శిస్తున్నారు.

**ఆదాయానికి గండిపడిన చలించని వైనం**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి పార్కింగ్ ద్వారా ప్రతినెల వేల రూపాయలు ఆదాయ వనరుగా చేకూరుతుండేది. కానీ కథ రెండేళ్ల కాలం నుంచి ఒక్క రూపాయి కూడా రాకపోవడం అదేవిధంగా గతంలో వ్యవహరించిన పార్కింగ్ కాంట్రాక్టర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఐదు లక్షల పైచిలుకు బాకీగా పెట్టి వెళ్లిపోయాడు. కనీసం ఆ దిశగా అధికారులు అడుగులు కూడా వేయకపోవడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వ్యవహారంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే రాష్ట్రంలో ఉన్న పరిస్థితి పై తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి.



# అధైర్య పడకండి.. ప్రభుత్వం అండగా ఉంటుంది

**-ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన పరిటాల శ్రీరామ్**

**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** అధైర్య పడకండి తెదేపా ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని ధర్మవరం నియోజకవర్గ తెదేపా బాధ్యుడు పరిటాల శ్రీరామ్ హామీ ఇచ్చాడు. ఇటీవల అనంతపురం నారాయణ కళాశాల భవనం నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న బత్తలపల్లికి చెందిన విద్యార్థి టి. చరణ్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. మృతి చెందిన విద్యార్థి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తల్లిదండ్రులు వెంకటనారాయణ, గోవిందమ్మతో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ దురదృష్టవశాత్తు విద్యార్థి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. అయితే మీరు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి



సతీష్, బోయపాటి అప్ప స్వామి, నెట్టెం రమణ, కాకర్ల సురేందర్ నాయుడు, నెట్టెం అశోక్, బోయపాటి అప్పస్వామి, గడుపూటి బాబు, ఫైవ్ స్టార్ బాబు, ధర్మవరం చిన్న యాదవ్, కుసుతూరు అశోక్ ,తదితరులు ఉన్నారు.

## రామగిరి, చెన్నే కొత్తపల్లి మండలాల్లో విద్యుత్ అంతరాయం

**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి చెన్నెకొత్తపల్లి మండలాలలో ఈనెల 29 నుంచి 31 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ డి ఈ ఈ లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రామగిరి లోని 220 కెవి విద్యుత్తు కేంద్రంలో పీసీబి నిర్మాణ పనులు జరుగుతుండడంతో ఈ రెండు రోజులు విద్యుత్ అంతరాయం కలిగే అవకాశం ఉందని తెలిపారు. వినియోగదారులు రైతులు సహకరించాలని డీఈఈ లక్ష్మీనారాయణ కోరారు.

## మొక్కజొన్న పంటకు నిప్పు

**-రూ.60వేలు నష్టం**



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం గ్రామానికి చెంది న కౌలు రైతు బోయ సుబ్రహ్మణ్యంకు చెందిన మొక్కజొన్న దిగుబడి కంకులకు గుర్తు తెలియని వ్యక్తులు సాయం త్రం ఐదు గంట ల సమయంలో నిప్పు పెట్టారని రైతు తెలిపాడు. గత నాలుగు నెలల కిందట అధిక పెట్టుబడులతో పంట సాగు చేసి వచ్చిన దిగుబడి కాలిపోవడంతో దాదాపు రూ. 60వేలు నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఆకతాయిలు మద్యం సేవించడానికి వచ్చి నిప్పు పెట్టారు అని ఆయన తెలిపాడు.

## అమ్మవారి ఆలయంలో చోరీ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** బళ్ళారి రోడ్డు శాంతినగర్ లో ఉన్న బన్నీ మహంకాళి ఆలయంలో నగలు చోరీ జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆలయ పురోహితురాలు ఎర్రమ్మ తెలిపిన వివరాల మేరకు గత శుక్రవారం రోజు ఆలయంలో పూజ చేసి గుడి వాకిలి వేసినట్లు తెలిపారు. నేడు మంగళవారం కావడంతో తలుపు తీసి చూడగా అమ్మవారి



కి అలంకరించిన మాంగల్యచైను, ముక్కుపుడక, బంగారపు గుండ్లు అపహరించుకు వెళ్లినట్లు తెలిసిందన్నారు. ఆలయాల్లో దొంగతనాలపై పోలీసులు దృష్టిసారించాలని భక్తులు కోరారు. దాదాపు 70 వేలకు పైగా విలువచేసే అమ్మవారి నగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. వరుసగా ఆలయాల్లో దొంగతనాలు జరుగుతుండడం పై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆలయాల్లో జరుగుతున్న దొంగతనాలకు అడ్డుకట్ట వేయాలని వారు పోలీసులను కోరారు.

## ప్రకృతి వ్యవసాయన్ని పరిశీలించిన విదేశీ బృందం



**రొళ్ల మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులు లాభసాటి ఆదాయం పొందడమే కాకుండా మానవ మనుగడకు మెరుగైన ఆరోగ్యంతో పాటు నేలను కాపాడుకోవచ్చు అని ప్రకృతి వ్యవసాయ అధికారులు తెలియపరిచారు రొళ్ల మండల పరిధిలో మంగళవారం విదేశీయుల పర్యటనలో భాగంగా అధికారులతో కలిసి ప్రకృతి వ్యవసాయ రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించారు తొలుతగా రైతు లక్ష్మమ్మ తన వ్యవసాయ పొలంలో తయారు చేస్తున్న ఇన్పుట్స్ బీజామృతం ద్రవ జీవామృతం ఘన జీవామృతం అదేవిధంగా విత్తన గుళికల తయారీ విధానమును మరియు ప్రకృతి వ్యవసాయ పంటసాగు విధానమును రైతు లక్ష్మమ్మకు అధికారులు వివరించారు అనంతరం వన్నారహళ్లిలో రైతు నారాయణప్ప సాగుచేసిన ప్రధాన పంట చింత లో మామిడి అరటి అవిసె అనుములు మిరప కంది మొదలైన పంటలు ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో రైతు అనుభవాన్ని విదేశీ బృందం తో పాటు అధికారులు అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా గంగమ్మ వర్షాధార పద్ధతిలో చింతలో మామిడి టెంకాయ కంది అనుములు ఆముదం సజ్జ కూరగాయలు ఆకు కూరలు పండించి వాటి వల్ల పొందుతున్న లాభసాటి దిగుబడి వివరాలను ఆమె అధికారులకు వివరించారు అనంతరం రసాయన పద్ధతిలో పంట సాగు చేస్తున్న పొలానికి మరియు ప్రకృతి వ్యవసాయంలో సాగు చేస్తున్న పంట పొలానికి తేడాను అధికారులు రైతులకు వివరించారు అనంతరం రొళ్ల పట్టణంలో శ్రీ నరసింహ స్వామి మండల మహిళా సమైక్య కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో అధికారులు పార్వతి మహిళా సంఘం సభ్యులతో అదే విధంగా శ్రీ నరసింహ స్వామి మండల సమైక్య సిబ్బందితో వారు మాట్లాడి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ చైర్మన్ విజయ్ కుమార్ విదేశీయులు సత్య త్రిపాటి సూరజ్ తేజ్ ఏపిఎం బీమరాజు నవీన్ భానుమతి డివిజన్ ఎం టి రమేష్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హనుమంతరాయప్ప లక్ష్మీకాంత్ సెర్ప్ సిబ్బంది ఎంఎంఎస్ వివో మహిళా సంఘాల సభ్యులు ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## చిక్కేపల్లిలో ఉచిత కంటి పరీక్షలు

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి యన్ చిక్కేపల్లి గ్రామం నందు తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు మంగళవారం 38మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 4గురిని కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి అవసరమైన మందులు ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో 104 డిఇఓ అనిల్ యంపిహెచ్ఏలు మద్దిలేటి సరస్వతీ, ఆశా కార్యకర్త ఏ రమాదేవి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రామగిరి శాఖా గ్రంథాలయం తనిఖీ

**- జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ**



**రామగిరి మేజర్ న్యూస్ :** గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ, కార్యదర్శి రమ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖా గ్రంథాలయానికి సంబందించిన పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే గ్రంథాలయ పన్ను వివరాములు అడిగితెలుసుకొని పెండింగ్ లో ఉన్న గ్రంథాలయ పన్ను బకాయలు వెంటనే వసూలుచేయుటకు కృషిచేయవలనని, గ్రంథాలయాల అభివృద్ధికి గ్రంథాలయ సెస్ అత్యవసరం అని, తెలియజేసారు. అనంతరం పాఠకులతో మాట్లాడుతూ గ్రంథా లయ పనితీరు, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకములను ప్రతి ఒక్కరు ఉప యోగించుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయంధికారి ఎస్. వెంకటేష్, రామాంజనేయులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**రామగిరి మేజర్ న్యూస్:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7 న జరిగే వెయ్యి గొంతులు- లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని ఎం ఆర్ పి ఎస్ మరియు ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి నాగభూషణ జిల్లా ఎం ఆర్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి సాక్టే లింగమయ్య తెలిపారు. వారు మాట్లాడుతూరీ ఫిబ్రవరి 7వ తేదీన జరిగే కార్యక్రమాన్ని మండలంలో ఉన్న అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మూర్తి ,అనిల్, నాగేంద్ర, పెద్దన్న తదితరులు పిలుపునివ్వడం జరిగింది.

## కేశఖండన కార్యక్రమానికి హాజరైన పరిటాల శ్రీరామ్





**ధర్మవరం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఏలుకుంట్ల గ్రామంలో అమర లోకేష్ కూతురు కేశఖండన కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. పరిటాల శ్రీరామ్ కి రేణిగుంట్ల గ్రామపంచాయతీ టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, మహేష్ చౌదరి, ప్రభాకర్ నాయుడు, విజయ సారథి,మాజీ జెడ్పిటిసి రామాంజనేయులు, విజయ్ చౌదరి, భాస్కర్ నాయుడు, అమర సుధాకర్ ఏలుకుంట్ల గ్రామానికి చెందిన తిరువీధుల సుధాకర్, ఏగినాటి రమణ, తిరువీధుల రవీంద్ర, మోపురి రామ్మోహన్, గుత్తా సూరి, జయ చంద్ర, అమర రాము, మలసాని భాస్కర్, చంద్ర, చాంద్ భాష, వనం పెద్ద పుల్లప్ప,, అంకే కేశప్ప. ,జయప్రకాశ్ రెడ్డి, మజ్జిగ పూజారప్ప, తదితరులు పాల్గొన్నారు

## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పశువులకు పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పశు వైద్యురాలు స్వర్ణలత తెలి పారు . రాష్ట్ర ప్రభు త్వం రాష్ట్రంలోని పశుపోష కులకు అత్యధిక ప్రాధాన్య తనిస్తూ వారి ఆర్థిక అభి వృద్ధికి తోడ్ప డునం దిస్తోంది ఈ క్రమం లో పశువుల ఆరోగ్యానికి ఉత్పాదకతను పెంచడానికి వ్యాధులను నియంత్రించడానికి పశు పోషణ ఖర్చులు తగ్గించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది అని పశుసంవర్ధక సేవలను పశుపోషకులకు మరింత చేరువ చేయడానికి ఈ నెల 20 నుండి 30 వరకు తాడిమరి మండలంలోని అన్ని గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మంగళవారం పెద్దకోట్ల గ్రామంలో వైద్యులు చంద్రశేఖర్ రెడ్డి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ధర్మవరం వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనదని ఎదకు రాని, చూలు కట్టని పశు ఆరోగ్య సిబ్బంది ఇతర గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించారు. ఎదలో ఉన్న పశువులకు కృత్రిమ గర్భాధారణ పశువులకు చుడి పరీక్షలు నిర్వహించారు పశువులకు దూడలకు చిన్న జీవాలకు ఉచితంగా నట్టల మందులు త్రాపించారు ఈ కార్యక్రమంలో 5200 సన్న జీవాలకు, 62 పశువులకు 34 దూడలకు ,నట్టల మందులు త్రాపించడం అదేవిధంగా సుమారు పది పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసినట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్వేటి ఆనంద్ పార్థసారథి కప్పల గంగయ్య పాడి రైతులు పశు వైద్య సిబ్బంది పెద్ద రామాంజి చిన్న రామాంజి మారుతి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని జీవో నెంబర్ 181 జారీ చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ విధియ తిధినాడు నిర్వహించుకునే విధంగా జీవో జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ నెల 31వ తేదీ శుక్రవారం రోజున పశ్చిమగోదావరి జిల్లాలోని పెనుగొండ పుణ్యక్షేత్రానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమ్మవారికి పట్టు వస్త్రాలు అధికారికంగా సమర్పించడానికి వెళుతున్న శుభ సందర్భంలో ఆర్యవైశ్య మహాసభ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్న రామ సత్యనారాయణ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి మీ మీ నియోజకవర్గాలలోని ఎమ్మెల్యేను కానీ, ఎంపీను కానీ, కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ ఎమ్మార్వో ,ఎంపీడీవో, కానీ నాయకులని కానీ ప్రభుత్వ అధికారులను, కానీ మీ ఆలయాలకు ఆహ్వానించుకొని అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్ ప్రకటనలో తెలియజేశారు.

## ధనాపురంలో పశు ఆరోగ్య శిబిరం



పరిగి మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశు ఆరోగ్య శిబిరము ధనాపురం గ్రామంలో మంగళ వారం సోమశేఖర్ ఏడి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పశువులకు వివిధ రకాల వ్యాధులకు చికిత్స అందించడం జరిగింది. అందులో గర్భకోశ చికిత్సలు 29 లేగ దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినవి 56 గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినవి 920 జనరల్ కేసుల చికిత్సకు సంబంధించి 31 పశువులకు చికిత్స అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ ఎస్ ఎన్ గోవింద్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ బాలాజీ పశు వైద్యాధికారి డాక్టర్ సుబ్బరాయుడు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ లీకేజ్‌తో మంటలు

### – ఇద్దరు చిన్నారులకు గాయాలు



**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలం నరసాపురం పంచాయతీ గ్రామంలో వడ్డే దాసన్న ఇంటిలో ఈనెల 25న అర్ధరాత్రి 2:00 సమయంలో వంటగది నుంచి ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ నుంచి గ్యాస్ లీక్ అవుతూ ఒకసారిగా సిలిండర్ కిందపడి పక్కన హాలులో పడుకున్న చిన్నారుల వైపు మంటలు వ్యాపించడంతో తీవ్రంగా గాయాలు పాలయ్యారు కొత్తగా నిర్మించుకున్న ఇంటి పైకప్పు పూర్తిగా చీలిపోవడం జరిగింది. యువకుడు తిరుమలేష్ ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని బాధితులను తీసుకొని మంగళవారం ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే విచారణ ఆదేశించామని తెలిపారు. బాధితులు ఆవేదన మరికొన్ని వివరాలతో మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

## ఉపాధి హామీ పనులలో తప్పులు చేస్తే సహించేది లేదు : ఏపీఓ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవినీతి జరగకుండా ఖచ్చితమైన నిబంధనలు పాటిస్తున్నామని ఏపీఓ శ్రీదేవి తెలియజేశారు.ఉపాధి హామీ పనులలో తప్పులు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలియజేశారు. శింగనమల మండలంలో తాను ఏపీఓగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కూడా ఉపాధి హామీ పనులపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలియజేశారు. ఉపాధి హామీ పనులలో కానీ ఉపాధి హామీ కూలీలకు గాని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని తెలియజేశారు. మండల వ్యాప్తంగా వున్న 19 పంచాయితీలలోను ఉపాధిహామీలో ఎటువంటి ఇబ్బందులున్నా తక్షణమే తమ దృష్టికి తీసుక వస్తే వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## పశువులకు వైద్య శిబిరం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాలలో మంగళ వారం పశువులకు వైద్య శిబిరం నిర్వ హించినట్లు పశువైద్యా ధికారి బాలా నాయక్ తెలిపారు. శిబిరాలలో దాదాపు గా 150 పాడి పశువులు, 100 ఆవు లు, గేదె దూడలకు, 1500 గొర్రెలు, మేకల కు నట్టల నివారణ చేయడం జరిగింది. అలాగే 35 చూడి పరీక్షలు, 21 గర్భ వాతం కేసులు ,25 యదకు రాణి పాడి పశువులను పరీక్షిం చడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు, మండ లంలోని గోపాల మిత్రలు నరసిం హులు, ఓబులేష్, మల్లికార్జున ,కిరణ్ కుమార్, ఈశ్వర్ , హేమంత్, లక్ష్మిదేవి చెరువు, సుమియ , రాజు కుమార్ , మహబూబ్ భాష , పాల్గొనడం జరిగింది.

# బాధిత కుటుంబానికి పార్టీ అండ

### – పరిటాల శ్రీరామ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రెండు రోజుల క్రితం రహదారి ప్రమాదంలో మృతి చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్త మంగళమడక వాసి హరినాథ్ కుటుం బాన్ని మంగళవారం ధర్మవరం నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పరామర్శించి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబా నికి ఆర్థిక సాయం అందజేశా రు. ఈ సందర్భంగా శ్రీరామ్ వారితో మాట్లాడుతూ పార్టీ ఆశయ సాధన కు, పార్టీ అభివృద్ధికి యువప్రాయంలోనే హరి ఎంతో కృషి చేశారని, ఎంతో ఉద్యాన భవిష్యత్తు ఉన్న అతను మృతి చెందడం వారి కుటుంబానికి పార్టీకి తీరని లోటు అన్నారు. బాధిత కుటుంబానికి పార్టీ తరపున, ప్రభు త్వం తరపున ఆదుకుంటామన్నారు.

**పరిటాల శ్రీరామ్‌కు అపూర్వ స్వాగతం**

మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఉదయం గ్రామానికి విచ్చేసిన పరిటాల శ్రీరామ్ కు గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసు కున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి, మండల కన్వీనర్ ప్రభాకర్, రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, మాజీ మండల కన్వీనర్ అశ్వత్ రెడ్డి, సూర్య శేఖర రాజు, కోట్ల బాబి, చిన్నగాని నరసింహ యాదవ్, నారాయణస్వామి, రాళ్ల అనంతపురం గోపాల్ రెడ్డి, రామ చంద్రారెడ్డి, మహబూబ్ పీరా, నారాయణస్వామి, బిజెపి సోమల ప్రకాష్, చంద్ర, పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### – ఆర్.టి.ఓ శ్రీనివాసులు




కదిరి, మేజర్ న్యూస్ :ప్రతి వాహన డ్రైవర్ తప్పక రోడ్డు భద్రత నియమాలు తెలుసు కొని పాటించాలని కదిరి ఆర్.టి.ఓ శ్రీని వాసులు పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మహోత్స వాలలో భాగంగా కదిరి రూరల్ పరిధి లోని కుమ్మరవాండ్ల పల్లిలో ఉన్న స్పేస్ కళాశాలలో మంగళ వారం హరీష్ స్కూల్స్ కరస్పాండెంట్ యం. యస్. కిరణ్ అధ్య క్షతన విద్యార్థులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్.టి.ఓ మాట్లాడుతూ వాహ నాలు నడిపే ప్రతి ఒక్కరూ తగు జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించారు. ద్విచ క్రవాహనం నడిపేట ప్పుడు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని సూచిం చారు. అజాగ్రత్తతో వాహనాలు నడు పుతూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోతు న్నారని, దీంతో ఎన్నో కుటుంబాలు అనా థలుగా మిగిలిపోతు న్నాయని చెప్పారు. రోడ్డు నియమ, నిబం ధనలు పాటించి నప్పుడే ప్రమాదాలు అరికట్టవచ్చని తెలిపారు. మద్యం సేవించి, సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహ నాలు నడపడం, అతివేగం ప్రమా దకరమని సూచించారు. కదిరి రూరల్ అర్బన్ పోలీస్ స్టేషన్ సి.ఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు అలవా ట్లకు దూరంగా వుండా లని, మత్తుపదా ర్థాలకు బానిసైతే జీవితాలు చిత్తవుతా యని తెలిపారు. ప్రతి ఒక్కరూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా వుండాలని, తప్పు చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయి హెచ్చరించారు. ఎం.వి.ఐ వరప్రసాద్ మాట్లాడుతూ అతివే గం కారణంగా ఎంతో మంది ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని, అందుకే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పాటించాలని కోరారు. ముఖ్యంగా యువత బైక్ రైడింగ్ చేస్తూ ప్రాణాలమీదకు తెచ్చు కుంటున్నారని, ఉన్నతంగా చదువు కొని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచిం చారు. అనంతరం హరీష్ స్కూల్స్ కరస్పాండెంట్ యం. యస్. కిరణ్కి పూల మాలలు వేసి, శాలువలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఏ. ఎం.వి.ఐ రాజేష్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భరతమాత చిత్రపటాల పంపిణీ

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని మునగలవారిపల్లి గరుడాంజనేయస్వామి ఆలయం వద్ద మంగళవారం ఏకో పాధ్యాయ మాతాజీ లకు,ఆచార్యులకు మాసవర్గ సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామాలలో విద్యార్థు లకు చదువుతో పాటు సంస్కారం నేర్పించాలని, ఆచార, వ్యవహారాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిం చాలని మాతాజీలకు, ఆచార్యులకు తెలిపారు. అదే విధంగా సమితి ఆధ్వర్యంలో ఆచా ర్యులకు, మాతా జీలకు ఏకరూప దుస్తులను భరత మాత, సరస్వతీ దేవి చిత్రపటాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రభాగ్ ప్రశిక్షణ ప్రముఖ్ కోటేశ్వర రావు, అంచల్ అభియాన్ ప్రముఖ్ ప్రసాద్, సంచ్ ప్రశిక్షణ ప్రముఖ్ రాజేశ్వరి, సంచ్ సమితి మధుసూధనరెడ్డి, గంగయ్య యాదవ్, వెంకటేశ్వర్లు,తిరుపాలు,ఆచార్యులు,మాతాజీలు పాల్గొన్నారు.



## దుకాణాల నిర్వహణ కోసం టెండర్లు ఆహ్వానం...

### – డిపో మేనేజర్ మైనుద్దీన్



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఖాళీగా ఉన్న ఐదు దుకాణాలు ఖాళీ స్థలం కు సంబంధించి ఐదు సంవత్సరాల గడువుతో వ్యాపార దుకాణాల నిర్వహణ కోసం సీల్డ్ కవర్లో టెండర్లు ఆహ్వానిస్తు న్నట్లు డిపో మేనేజర్ మైనుద్దీన్ తెలిపారు. ఈనెల 21 నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు టెండర్ల ఫారం రూ. 885 తీసుకోవా లని, ఉదయం 10. 30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయ వేళల్లో దరఖాస్తు పొందవచ్చు అన్నారు. టెండర్ వేయుటకు ఆఖరి తేదీ ఫిబ్రవరి 6 మధ్యాహ్నం 2:00 వరకు అని డిఎం వివరించారు. టెండర్ను జిల్లా రవాణా అధికారి కార్యాలయం పుట్టపర్తి నందు బాక్సుల వేయాలని, ఆరో తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు టెండర్ బాక్స్ తెరవబడు తుందన్నారు. ఆపై టెండర్ దక్కించుకున్న వారికి కేటాయింపులు ఉంటాయని వివరించారు. ఇతర వివరాల కోసం కదిరి డిపో మేనేజర్ సంప్రదించవచ్చున్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి

- 1న ఉదయం 6 గంటలకి ఖచ్చితంగా పెన్షన్ల పంపిణీ మొదలు కావాలి.. మధ్యాహ్నంలోపు పూర్తి చేయాలి
- నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలి - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురము మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఫిబ్రవరి 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి సంబంధించిన సన్నద్ధతపై డిఆర్డీఏ, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, ఎపిఎంలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1వ తేదీన ఉదయం 6 గంటలకి ఖచ్చితంగా పెన్షన్ల పంపిణీ మొదలు కావాలని, ఎవరు ముందుగా వెళ్ళరాదని, మధ్యాహ్నంలోపు పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఇంటి దగ్గరికి వెళ్లి పెన్షన్లను అందించాలని, ఎక్కడ నుంచి జియో ట్యాగ్ చేశారో అక్కడికి వెళ్లే పింఛన్లను అందించాలన్నారు. ఒకటో తేదీన నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఉదయం 6 గంటల నుంచి ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం ముందుగానే బ్యాంకుల నుంచి సకాలంలో డబ్బులు డ్రా చేసుకుని సిద్ధంగా పెట్టుకోవాలన్నారు.

పెన్షన్ల పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాలలో వారి శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను, కార్యకలాపాలను తనిఖీ చేయాలన్నారు. ఒకటో తేదీన హౌసింగ్ పరిధిలో హౌసింగ్ కాలనీలలో పూర్తయిన ఇళ్లకు సంబంధించిన తాళాలు అప్పగించే కార్యక్రమం చేయాలని, ఇందులో ప్రత్యేక అధికారులు పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఎల్డిఎం నర్సింగరావు, డివిఈవో వెంకటరమణ నాయక్, హౌసింగ్ పీడీ శైలజ, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## పుస్తకాల వితరణ చేసిన కౌన్సిలర్ మల్లికార్జున



తాడిపత్రి మేజర్ న్యూస్ : పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం నందు 10వ తరగతి బాలికలకు 15 మంది కి మంగళవారం 30 వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున మోడల్ పేపర్ పుస్తకాలను వితరణ చేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలోఏ.ఎస్ డబ్ల్యు.ఓ శ్రీనివాస్, హెచ్.డబ్ల్యు. ఓ రాధ తదితరులు పాల్గొన్నారు.

## మొబలైజేషన్ ఫైరింగ్‌లో ఆయుధాల నైపుణ్యాలను పర్యవేక్షించిన ఎస్పీ



**బుక్కపట్నం/పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** అధికారులు ,ఏ ఆర్ సిబ్బంది తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొం దించుకోవాలని జిల్లా ఎస్పీ వి. రత్న సూచించారు. 17 తేదీ నుండి ప్రారంభమైన ఈ మొబలైజేషన్ కార్యక్ర మం ఫిబ్రవరి 3 వరకు కొనసాగుతుంది. జిల్లా ఆర్మ్డ్ ఆధ్వర్యంలో బుక్కపట్నం మండలం లోని చంద్రా యునిపల్లి సమీపంలోని గుట్ట ప్రాంతం లోని పోలీస్ ఫైరింగ్ మైదానంలో జరుగుతున్న ఏ.ఆర్ పోలీసుల ఫైరింగ్ ప్రాక్టీస్ ను పర్య వేక్షించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మొబలైజేషన్ లో భాగంగా వార్షిక ఫైరింగ్‌లో పాల్గొన్న సిబ్బందికి వృత్తి నైపుణ్యం అంశాలపై తెలియజేయడమే కాక ఎస్ఎల్ఆర్ ,ఏ కె 47, పిస్టల్ ను ఎలా ఉపయోగించాలో అన్న వాటిపై మెళకువలు వివరించారు. అదేవిధంగా అనుకొని సంఘటనలు జరిగినప్పుడు అల్లరి మూకలను చెదరగొట్టే సమయంలో ఉపయోగించే గ్యాస్‌గన్ స్టైన్ గన్స్‌ను ఎలా వినియోగిం చాలో అన్న వాటిపై ఎస్పీ అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌డి ఎస్ పి శ్రీనివాసులు, ఆర్ ఐ లు మహేష్ ,వలి , ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



## మాడెనహళ్లిలో ఇంటింటా ఫీవర్ సర్వే

- హీరేహాళ్ వైద్య అధికారి గుణపాటి శ్రావణ్ కుమార్



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మడనహళ్లి గ్రామంలో మంగళవారం వైద్య అధికారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు. దోమల నివారణకై పైరిత్రం మందును పిచికారి చేయించారు. అనంతరం మరియు నీటి తొట్టెలలోనూ డ్రమ్ములలోను లార్వాలను గుర్తించి నీటిని పారబోయటం జరిగినది. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని సూచించడం జరిగింది. ఇంటిలో నీటి నిల్వ ఉన్న వాటిమీద మూతలను ఉంచుకోవలసిందిగా తెలపడం అయినది. ఇంటి పరిసరాలలో టైర్లలో కొబ్బరి చిప్పలలో ప్లాస్టిక్ గ్లాసులలో నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని తెలియజేయడం జరిగినది. సాయంకాలం పూట వేపాకు పొగ వేసుకోవాలని సూచించడం జరిగినది. జ్వరం వచ్చిన వెంటనే ఆసుపత్రికి వెళ్లవలసిందిగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హీరేహాళ్ వైద్య అధికారి డాక్టర్ గుణపాటి శ్రావణ్ కుమార్ మరియు ఎంపీహెచ్వో రాజశేఖర్, సూపర్వైజర్ శాంతకుమారి, ఎల్ పి హెచ్ భువనేశ్వరి,మరియు సుకన్య ఏఎన్ఎం పార్వతి , ఆశా వర్కర్లు భాగ్యమ్మ మల్లమ్మ పాల్గొన్నారు

## గంగమ్మ దేవి వార్షికోత్సవానికి రూ.10,116 విరాళం అందజేసిన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్

హిందూపురం మేజర్ న్యూస్ :- పట్టణంలోని శ్రీక%శీ%రపురం గ్రామ దేవత గంగమ్మ దేవి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమానికి సమాజ సేవకులు, లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్ కి ఆహ్వాన పత్రిక అందజేసి గంగమ్మ దేవాలయ కమిటీ సభ్యులు మంగళవారం ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తనవంతుగా రూ .10,116/-విరాళంగా కరణం రమానందన్ అందజేశారు. ఈ సందర్భంగా గంగమ్మ దేవి కమిటీ సభ్యులు రమానందన్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ గంగమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తాదులు పాల్గొన్నారు.





## ప్రధాన కాలువల శుభ్రతపై దృష్టి సారించండి

- మేయర్ మహమ్మద్ వసీం సలీం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రధాన కాలువల శుభ్రతపై దృష్టి సారించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం అధికారులను ఆదేశించారు. నగరంలోని 18వ డివిజన్ పరిధిలోని మెయిన్ డ్రైనేజీ బ్లాక్ కావడంతో స్థానికులు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనితో మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి,కమిషనర్ మల్లికార్జున రెడ్డి లతో కలసి ఆ ప్రాంతంలో పర్యటించారు. ప్రత్యేకంగా జేసీబీ ఏర్పాటు చేయించి కాలువను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ ఎప్పటికప్పుడు కాలువలను శుభ్రం చేయించక పోవడం వల్ల డ్రైనేజీలు బ్లాక్ అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.ప్రధాన డ్రైన్ లతోపాటు కాలువలలో వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగిస్తూ అవస రమైన ప్రాంతాల్లో పూడికతీత పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. మేయర్ వెంట కార్పొరేటర్ కమల్ భూషణ్, ఎంహెచ్ఓ విష్ణు మూర్తి,ఈఈ షాకిర్ హుస్సేన్,డిఈఈ సత్యనారా యణ, వైసీపీ నాయకులు దాదు, కాకర్ల శీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## రత్నగిరి కొల్లాపురి మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు ఈరన్న



రొళ్ల మేజర్ న్యూస్: రొళ్ల మండల పరిధిలో గల రత్నగిరి గ్రామంలో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైనా రత్నగిరి కొల్లాపురి మహాలక్ష్మి ఆలయాన్ని మడకశిర నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ మాజీ శాసనసభ్యులు ఈరన్న మంగళవారం రోజు దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈరన్నతోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చావైనా.. బతుకైనా వైఎస్ఆర్ కుటుంబంతోనే

## మిద్దె కుళ్ళాయప్ప



2029 ఎన్నికలలో రాష్ట్రంలో వైసిపి విజయఢంకా మోగిస్తుంది

ఎన్నికల హామీలు నెరవేర్చలేని స్థితిలో కూటమి ప్రభుత్వం

2024 ఎన్నికలలో ప్రజలను మోసం చేయలేక పోవడమే వైసిపి ఓటమికి కారణం

వైయస్సార్ కేవీపీ లాగా ఎంకెపి జివిఆర్ స్నేహ బంధం

వైఎస్ఆర్ హయాంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగాం

వైయస్ జగన్ పార్టీ పెట్టక వైఎస్ఆర్ సీపీలో కొనసాగుతున్నాం

పార్టీ అధిష్టాన నిర్ణయం శిరోధార్యం







**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలో మిద్దె కుళ్ళాయప్ప అంటే తెలియని వారంటూ ఉండరు.మిద్దె కుళ్ళాయప్ప వైఎస్ఆర్ కుటుంబంతో వున్న అన్యోన్యతతో వైయస్ ఆర్ కుటుంబం ఏ పార్టీలో ఉంటే వీరు ఆ పార్టీలో కొనసాగుతూ వస్తున్నారు. మిద్దె కుళ్ళాయప్ప మరియు గుజ్జల వెంకట్రాముడు ఇద్దరికి కూడా వైయస్ ఆర్ కుటుంబంతో రాజికీయ సంబంధాలు వున్నట్లు తెలుస్తోంది.వైయస్ఆర్ కుటుంబ సభ్యులు ఎవరైనా నార్పలకు వస్తే వీరి కుటుంబాన్ని మాట్లాడించి వెళ్ళేవారు.అలాగా వైయస్ రాజారెడ్డి,వైయస్ రాజశేఖర్ రెడ్డి,వైయస్ వివేకానంద రెడ్డి,వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇలా అందరితోను సొంత కుటుంబ సభ్యులాగా వీరిద్దరిని పేరు పెట్టి పిలిచి ఆప్యాయతగా మాట్లాడించే వారు.

గతంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండగా వారు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీలో పలు పార్టీ పదవులను తీసుకోవడం జరిగింది.వైఎస్ఆర్ మరణం అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెట్టడంతో ఆ పార్టీలోకి వెళ్లి చేరుకోవడం జరిగింది.అనంతపురం జిల్లా శాంగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రానికి చెందిన మిద్దె కుళ్ళాయప్ప ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన దమ్మున్న నాయకుడని చెప్పవచ్చు.గతంలో ఎన్నో మార్లు ఎమ్మెల్యే టికెట్ చేతి వరకు వచ్చి చేజారిపోవడం జరిగింది.అయినను నిరాశ,నిస్పృలకు గురికాకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం అనునిత్యం పనిచేస్తూ వస్తున్నారు. వైయస్సార్ కుటుంబం అన్న వైఎస్ఆర్ అన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్న తమకు పంచప్రాణాలతో సమానమని వారు తెలియజేస్తారు.మిద్దె కుళ్ళాయప్ప అనంతపురం జిల్లా పుట్లూరు మండలం వెల్లుట్ల గ్రామంలో మిద్దె చిన్న నారాయణ,సుబ్బమ్మలకు 16,07,1996లో జన్మించడం జరిగింది.1నుండి 5వ తరగతి వరకు ఎల్లుట్ల గ్రామంలో చదువుకోవడం జరిగింది.ఉన్నత విద్యకోసం వారి కుటుంబం నార్పలకు వలస రావడం జరిగింది. 6 వ తరగతి నుండి ఇంటర్ వరకు నార్పలలో విద్యనభ్యసించారు. అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీలో డిగ్రీ వరకు చదువుకున్నట్లు తెలియజేశారు.వైయస్సార్ అంటే తనకు ప్రాణం అని తన మిత్రుడు వెంకటరాముడుతో కలిసి తాము 40 ఏళ్ల నుంచి రాజకీయాలలో ఉంటూ వస్తున్నామని తెలియజేశారు. మొదట నుంచి మాది కాంగ్రెస్ కుటుంబమని తమ కుటుంబంనకు ఇందిరా గాంధీ అన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్న ఎంతో ప్రాణమని ఆయన తెలియజేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో నార్పల మండల యువజన అధ్యక్షులుగా పనిచేశామని,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ గా కాంగ్రెస్ లో కొనసాగామని తెలియజేశారు. 2004 కాంగ్రెస్ ప్రభుత్వంలో అనంతపురం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా పని చేసినట్లు తెలియజేశారు.వైఎస్ఆర్ మరణానంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెలకొల్పడంతో జగన్ వెంట తాము కూడా వైసిపిలోకి నడవడం జరిగిందని తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో జిల్లా అధికార ప్రతినిధిగా పని చేయడంతో పాటు 2011 అనంతరం వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్రంలో బీసీ,ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించిన కుటుంబం ఒక వైఎస్ఆర్ కుటుంబమేనని ఆయన తెలియజేశారు. వైఎస్ఆర్ కుటుంబం రాష్ట్రంలో ప్రజా,రైతు శ్రేయస్సు ధ్యేయంగా పని చేశారని తెలియజేశారు. 2004,2009 కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు ప్రతి ఒక్కరికి పక్కా గృహాలు మంజూరు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలియజేశారు.కూలీలకు వందరోజులు పని కల్పించడం కోసం ఉపాధిహామి పనులు తీసుక వచ్చారని తెలియజేశారు.

### మిద్దెకు 5సార్లు ఎమ్మెల్యే టికెట్ మిసింగ్ ...:

2004,2009 ఎన్నికలలో తాము శింగనమల ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కోరామని అయితే టికెట్ డాక్టర్ సాకే శైలజానాథ్ కి కేటాయించామని పార్టీ గెలుపు కోసం పని చేయాలని వైయస్సార్ సూచించడంతో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశామని తెలియజేశారు.అదేవిధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున 2014,2019,2024 ఎన్నికలలో శింగనమల ఎస్సీ రిజర్వేషన్ టికెట్ తమకు కేటాయించాలని కోరడం జరిగిందని అయితే 2014,2019 ఎన్నికలలో జొన్నలగడ్డ పద్మావతికి టికెట్ కేటాయించడం జరిగిందని తెలియజేశారు.అదేవిధంగా 2024 ఎన్నికలలో టికెట్ కేటాయించాలని అడిగామని టికెట్ 2024 ఎన్నికలలో ఎం. వీరాంజనేయులు కేటాయించడం కూడా గొప్ప విషయమేనని తెలియజేశారు.అయితే ఇప్పుడైనా కనీసం తమకు శింగనమల నియోజకవర్గ ఇంఛార్జ్ గా బాధ్యతలు అప్పగించాలని వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కోరామని ఆలూరు సాంబశివారెడ్డి కూడా మిద్దె కుళ్ళాయప్ప విన్నపాన్ని పరిశీలించాలని వైయస్ జగన్ కు తెలియజేశారని తెలిపారు.

### వైయస్సార్ కేవీపీ లాగా ఎంకెపి జివిఆర్ ...:

మరి ముఖ్యంగా మిద్దె కుళ్ళాయప్ప విషయానికొస్తే గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి బ్రతికుండగా వైఎస్సార్, కేవీపీలు ఇద్దరూ ఆత్మ అంతరత్మ లాగా ఉండేవారు. అదేవిధంగా శింగనమల నియోజకవర్గంలో నార్పల మండల కేంద్రంలోని ఎంకేపి,జివిఆర్ లు ఇద్దరు కూడా ఆత్మ,అంతరాత్మలాగా కలిసి మెలిసి వుండటంతో పాటు కలిసి ఓకెలా రాజీకీయ నిర్ణయాలు తీసుకుంటుంటారు.వారు 1981 నుంచి కూడా కలిసి ఉండటంతో పాటు కలిసే ఒకే పార్టీలో ఒకే కుటుంబంలాగా ఒకే వ్యక్తిలా ఇద్దరు కలిసి పార్టీ కోసం పని చేయడం జరుగుతుంది.నార్పల మండల వ్యాప్తంగా కూడా వీరిని కెవిపి,వైయస్సార్ ఆత్మ అంతరాత్మ లాగా వీరిని పిలుస్తూ వుంటారు. అయితే గత 40 సంవత్సరాల నుంచి కలిసి మెలిసి ఉన్నామని ఎప్పుడు ఎక్కడ కూడా తమకు మనస్పర్ధలు రాలేదని జీవితకాలం అంతా ఇలాగే కలిసే ఉంటామని వారు తెలియజేశారు.వీరిని చూసి చాలామంది స్నేహమంటే ఇదేరా అని వీరు ఆత్మ అంతరాత్మ లాగా ఉండడం సంతోషకరమని కూడా చాలా మంది చర్చించుకుంటుంటారు. పార్టీ కార్యక్రమమైన ఇతర ఫంక్షన్ అయినా ఇద్దరు కలిసి వెళ్లడం కలిసి వుండడం వీరి స్పెషల్ లాగా కనిపిస్తూ ఉంటుంది.



### అబద్ధాలు చెప్పలేక పోవడంతోనే ఓటమి...

ప్రజలకు,రైతులకు,మహిళలకు,విద్యార్థులకు అబద్దాల హామిలు ఇవ్వలేక పోవడంతోనే 2024 ఎన్నికలలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అబద్దపు హామీలు, ప్రజలను మభ్యపెట్టలేక పోవడంతో పాటు రాష్ట్ర ప్రజలను మోసం చేయలేకపోవడమే ఓటమికి కారణమని తెలియజేశారు.కానీ కూటమి ప్రభుత్వం మాయమాటలు నమ్మబలికిన టిడిపి,బిజెపి, జనసేన పార్టీలు ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఎగరగొట్టారని ప్రజలను మోసం చేస్తూ ఎలాగైనా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ముఖ్య ఉద్దేశంతో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని తెలియజేశారు. 2029 ఎన్నికలలో కచ్చితంగా రాష్ట్రంలో వైఎస్ఆర్ సితీ విజయఢంకా మోగిస్తుందని మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవతారని తెలియజేశారు.





# ప్రాథమికోన్నత పాఠశాలలపై వివక్షత వద్దు..

**– ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపల్లి విజయభాస్కర్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం 117 జీవో రద్దు చేసే క్రమంలో ప్రాథమికోన్నత పాఠశాలల పట్ల విద్యాశాఖ ఉన్నత అధికారులు వివక్షత ప్రదర్శిస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్ విమర్శించారు. విద్యార్థుల సంఖ్య 30 దాటిన ప్రాథమికోన్నత పాఠశాల లను కొనసాగిస్తామని చెప్పి ప్రస్తుతం మూడు కిలోమీటర్ల దూరంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం సరైనది కాదని అన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు తెలుసుకోకుండా అవగాహన రాహిత్యంతో అధికారులు తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోంది అని అన్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి క్షేత్ర పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలు విలీనం చేసే సందర్భంలో ఉన్నత పాఠశాల లకు స్కూల్ టు స్కూల్ దూరాన్ని లెక్కించకుండా విద్యార్థుల నివాస ప్రాంతాల నుండి దూరాన్ని లెక్కించాలని, చాలా ప్రాథమికోన్నత పాఠశాలలకు ఇతర ఆవాస ప్రాంతాల నుండి విద్యార్థులు పాఠశాలలకు వస్తున్నారన్న విషయాన్ని అధికారులు గుర్తించాలని అన్నారు.

# గార్లదిన్నెలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని స్థానిక రైతు భరోసా కేంద్రం నందు జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మరియు వ్యవసాయ సహాయ సంచాలకులు రవి, మండల వ్యవసాయ అధికారి పి.సోమశేఖర్ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులతో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ రబీ ఈ పంట నమోదు చేయించుకోవాలని మరియు రైతులకు పలు సూచనలు తెలియజేసారు. రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం 1 క్వింటాకు మద్దత్తు ధర 7550/- రూపాయలతో ప్రభుత్వం తరుపున కొనుగోలు చేయడం జరుగుతుంది. ఒక ఎకరాకు 2.5 క్వింటాలు చొప్పున ఈ పంట నమోదు , ఈ కేవైసీ (బయో మెట్రిక్) చేసుకున్న ప్రతి రైతు ప్రభుత్వానికే మద్దత్తూ ధరకే కందులు అమ్మాలని కోరడం జరిగినది. కందులను పుల్లలు, రాళ్ళు లేకుండా బాగ జల్లెడ పట్టి ఆరబెట్టి తేమ శాతం 12% కంటే తక్కువగా ఉండేలా చూసుకోవాలి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ ఏఈఓ స్రవంతి, ఏపీ మార్కెట్ సిబ్బంది, రైతు సేవా కేంద్రం సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వివాహిత మృతి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగరంలోని ఓ ప్రైవేటు ఆసపత్రిలో చికిత్స పొందుతూ శ్రీ శ్రీ నగర్ కు చెందిన అశ్విని అనే వివాహిత చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందింది. సోమవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆమె గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను నగరంలోని ఓ ప్రైవేటు వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి నాలుగవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# చట్టాలు అందరికీ సమానంగా వర్తిస్తాయి




తాడిమర్రి మేజర్ న్యూస్ : భారత న్యాయ సంస్కృతిలో చట్టాలు అందరికీ సమానంగా వర్తిస్తాయని, చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలని న్యాయ వాదులు బాలసుందరి , భార్గవి , పవన్ సూచించారు. మండల కేంద్రంలో ఇకేపి కార్యాలయంలో జరిగిన విధాన్‌సే సమాధాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, కుటుంబ వ్యవస్థలో మహిళలే కీలకం అని అన్నారు. కార్యక్రమానికి హసిల్దార్ భాస్కర్ రెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట రంగారావు సిడిపిఓ సరస్వతి ఏపిఎం సాంబశివుడు ఐసిడిఎస్ సూపర్వైజర్ లలితమ్మ కో ర్ట్ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**– డిహెచ్‌పిఎస్ హనుమంతు డిమాండ్**



**మడకశిర, మేజర్ న్యూస్ :** భారత దేశానికి రాజ్యాంగం రచించి దేశం యొక్క దశ దిశను నిర్దేశించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి అర్ అంబేద్కర్ అని, అలాంటి మహనీయుని విగ్రహాన్ని సోమవారం పంజాబ్ రాష్ట్రంలోని అమృత్ సర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు సుత్తితో పగలగొట్టె ప్రయత్నం చేశారాని, అంబేద్కర్ విగ్రహాన్ని కొట్టడం అంటే దేశంలోని యావత్ అంబేద్కర్ అభిమానులను కొట్టడంతో సమానమే అని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు తెలిపారు. స్థానిక పట్టణం లోని ఆర్ అండ్ బి వసతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ, భారత దేశంలో ఎన్నో వేల సంవత్సరాలుగా మను ధర్మ శాస్త్ర ఆధారంగా దేశాన్ని పరిపాలించిన వ్యవస్థ ఏదైతే ఉందో ప్రధానంగా కుల వ్యవస్థను,అసమానతలను, అంటరానితనాన్ని, రూపుమాపడానికై తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన తెలిపారు. భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించి ,దేశంలో ఆర్థిక వ్యవస్థను సరి చేయడానికి మార్గదర్శం చూపించిన వ్యక్తి, మహిళలకు సమాజంలో పురుషులతో సమానంగా సమాన అవకాశాలను కల్పించిన మహోన్నత ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతికై జీవితాంతం ఆయన పోరాటం చేసి వారి ఎదుగుదలకు శాశ్వత పరిష్కారం చూపించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. భారత దేశం కోసం దేశంలో నివసిస్తున్న ప్రజల కోసం అనుక్షణం పనిచేసిన నిస్వార్థ సేవకుడు అంబేద్కర్ అని ఆయన తెలిపారు. ప్రస్తుత సమాజంలో మంచి మంచి ఉద్యోగాలు చేసుకుంటూ గౌరవంగా జీవించే హక్కులను రాజ్యాంగం ద్వారా కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కె దక్కుతుందన్నారు. ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంతటి ఘన కీర్తిగల నాయకుని యొక్క విగ్రహంపై దాడి చేయడమంటే యావత్ దేశ ప్రజలపై దాడి చేయడమే అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మరియు పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం. వారి పై కఠిన చర్యలు తీసుకొని ఇకమీదట ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలపై ఉందని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు హనుమంతు తెలిపారు.

# నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలి..

**– విద్యాసంస్థల యజమాని మంత్రి నారాయణను బర్తరఫ్ చేయాలి...**

**– నేడు నారాయణ విద్యాసంస్థల ఎదుట ధర్నాకు పిలుపునిచ్చిన ఐక్య విద్యార్థి సంఘాలు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులో ఉన్న నారాయణ జూనియర్ కళాశాల నందు గత ఐదు రోజుల క్రితం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి మరణించాడు. తక్షణమే నారాయణ విద్యాసంస్థలు సీజ్ చేయాలని విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో ప్రెస్ క్లబ్ లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యాసంస్థలను సీజ్ చేయాలని గత నాలుగు రోజుల నుంచి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ జిల్లాలో ఉన్న ఆర్ ఐ ఓ స్పందించలేదు. జిల్లాలో ఉన్నటువంటి పోలీస్ యంత్రాంగం కూడా విద్యార్థి కళాశాల భవనం పైనుంచి ఎక్కి దూకి చనిపోతే అక్కడ ఉన్న కళాశాల యజమానులు రక్తపు మరకలు అన్నీ కూడా చెరిపి వేసినా కూడా ఇంతవరకు కళాశాల యాజమాన్యాల పైన పోలీస్ వారు కేసు నమోదు చేయలేదు. విద్యార్థి సంఘాలుగా అనంతపురం రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు కి కంప్లైంట్ ఇచ్చిన కూడా దాన్ని గాలికి వదిలేసారని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి మరణానికి నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారాయణను భర్తరఫ్ చేయాలన్నారు. జిల్లా ఆర్ఐఓ వెంకటరమణ నాయకులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న పోలీస్ యంత్రాంగం, విద్యాశాఖ అధికారులు ఈ సంఘటన పైన స్పందించి ఈరోజు సాయంత్రం లోపు నారాయణ కళాశాల యాజమాన్యాల పైన కేసు నమోదు చేయాలి అదేవిధంగా విద్యాసంస్థలను జిల్లా విద్యాశాఖ అధికారులు సీజ్ చేయాలి. లేనిపక్షంలో బుధవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నారాయణ విద్యా సంస్థలను ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఐక్య విద్యార్థి సంఘాల రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి నరేష్ ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ వైయస్సార్సీపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ వీ ఎన్ ఐ వి రాష్ట్ర కార్యదర్శి వినోద్ జనసేన విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి సిద్దు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ వంశీ, మంజునాథ్, చందు, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, వైయస్సార్ విద్యార్థి విభాగం నగర అధ్యక్షులు కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజెఏసి అమరావతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు చిరు సత్కారం..



**అనంతపురము మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం ఏపీజెఏసి అమరావతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ కు చిరు సత్కారం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం -2025 సందర్భంగా 25-01-2025 వ తేదీన జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో అనంతపురము జిల్లాలో 2024 సాధారణ ఎన్నికలలో ఉత్తమ ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ గారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఇందుకుగాను రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ మరియు ఏపీజెఏసి అమరావతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపి చిరుసత్కారం చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోలీస్ డిపార్ట్మెంట్ వారి 2025 సం., డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీజెఏసి అమరావతి చైర్మన్ ఆర్.ఎన్.దివాకర్ రావు, మహిళా విభాగం ఏపీజెఏసి అమరావతి చైర్ పర్సన్ బి. సురేఖ రావు, అసోసియేట్ చైర్మన్ బి.మల్ల రాయుడు, ట్రెజరర్ సంతోష్ గౌడ్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ టి. పెద్దయ్య, ఆర్గనైజషన్ సెక్రెటరీ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ తోట చెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయండి

## - జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** గత వారం రోజుల్లో జిల్లా వ్యాప్తంగా పోలీసుల వాహనాల తనిఖీలు... ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు... హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకెన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 3,572 కేసులు నమోదు చేశారు. రూ. 7,24,905/- లు ఫైన్స్ వేశారు. బహిరంగప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై చేపట్టి 319 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 63 కేసులు నమోదు చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలు, మహిళా రక్షణ చట్టాలు, భద్రత, రోడ్డు సేఫ్టీ, తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆటోల ఓవర్లోడింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అప్రమత్తం చేశారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాత్రి వేళ జిల్లాలో కొనసాగుతోన్న గస్తీ.... బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చేపట్టారు.

# హలో మాదిగ చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి - ఎమ్మార్పీఎస్ నాయకులు



యాడికి, మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 7వేల గొంతుకలు లక్షలడప్పులు మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ ఎంపీ పుల్లయ్య మాదిగ యాడికి మండలం చింతలాయపల్లి, కమలపాడు మాదిగపల్లెలో ప్రతి మాదిగ గడప తిరుగుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఏబిసిడి వర్గీకరణ కోసం 30సంవత్సరాల నుంచి అలుపెరుగని పోరాటం చేయడంతో 2024 సంవత్సరం ఆగస్టు 1వ తారీఖున రాజ్యాంగ ధర్మాసనం 7గురుతో కూడిన జస్టిస్ చంద్ర చూడ్ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలమైన తీర్పు ఇచ్చినట్లు వారు తెలిపారు. అమలు పరిచే విధానంలో కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఏబిసిడి వర్గీకరణ అమలు పరచాలని హైదరాబాద్ ఫిబ్రవరి 7వ తారీఖున వేల గొంతులు లక్షల డప్పులు మహా ప్రదర్శనకు పిలుపునిచ్చారు. డప్పు కొట్టే ప్రతి మాదిగ డప్పును సంకనేసుకుని ఫిబ్రవరి 7వ తారీకు హైదరాబాద్ నడిబొడ్డున యాడికి మండలం, మాదిగల డప్పుల మోతకు ప్రభుత్వాలు దిగివచ్చి వర్గీకరణ అమలుపరచాలని డప్పు కొట్టి పిలుపునివ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి నరసింహులు మాదిగ, యాడికి మండలం అధ్యక్షులు ఎన్ సూర్యుడు, మాదిగ యాడికి మండలం ఉపాధ్యక్షులు జి కుల్లాయప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు జి రామాంజనేయులు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు కమలపాడు గ్రామం కంబగిరిస్వామి, వెంకట రమణయ్య, చెన్నప్ప, పెద్ద కంబగిరి స్వామి, వెంకటేశు, బాలన్న చింతరాయపల్లి గ్రామం బ్రహ్మయ్య, బాబయ్య, పుష్పరాజ్, రాముడు, పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 2న యాడికిలో 1981-82 బ్యాచ్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

యాడికి, మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 2వ తేదీన 1981- 82 బ్యాచ్ విద్యార్థులు యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహిస్తున్నామని పూర్వ విద్యార్థులు భోగేశ్వర్ రెడ్డి, శశిధర్, శ్రీధర్, మద్దాల భాస్కర తదితరులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి 1981-82వ సంవత్సరం యాడికి హైస్కూల్లో పదవ తరగతి చదివిన విద్యార్థులు హాజరుకానున్నారని చెప్పారు. 42ఏళ్ల తర్వాత జరగబోయే ఈ అపూర్వ సమ్మేళనంలో 1981-82వ బ్యాచ్ విద్యార్థులు అందరూ పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పాఠశాల స్మృతుల్ని నెమరు వేసుకోవడానికి, విద్యాబుద్ధులు నేర్పిన గురువుల సేవల్ని గుర్తు చేసుకోవడానికి ఈ అపూర్వ సమ్మేళనం అద్భుత వేదిక కానుందని వారు అభిప్రాయపడ్డారు. ఎన్నో ఏళ్ల తర్వాత మళ్లీ తాము చిన్నప్పుడు చదివిన పాఠశాలను చూడాలని, తోటి విద్యార్థులను కలుసుకోవాలని, తమకు విద్యాబోధనలు అందించిన గురువుల్ని కలుసుకోవాలని పూర్వ విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. తోటి స్నేహితులతో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోవాలన్నారు.



# మనం ప్రజా సేవకులం.. ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం

## - సమస్యల పరిష్కారమే మనందరి అజెండా కావాలి - కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దు

## - కొత్త చెరువులో నిర్వహించిన సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి

**కొత్తచెరువు మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాలకులు, అధికారులు కలిసికట్టుగా ప్రజా సేవకులుగా పనిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం మనం జవాబుదారీగా పని చేద్దామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కోసం కార్యాలయం వద్దకు వస్తే వాటి పరిష్కారానికి తగిన మార్గం చూపాలే కానీ అదేపనిగా కార్యాలయం చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దని సూచించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న కొత్తచెరువు ప్రధాన పట్టణంగా మారింది. కొత్తచెరువు పట్టణంలో ప్రధాన సమస్యలైన డ్రైనేజీ సిసి రోడ్లు వీధిలైట్లు త్రాగునీరు ఇండ్ల స్థలాలు విద్యుత్ సమస్య ఎక్కువగా ఉన్నాయి. వీటి పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు ముఖ్యంగా కొత్తచెరువు ప్రజల రాక పోకలకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం అసౌకర్యంగా ఉందని తెలిపారు వీటి స్థానంలో రైల్వే పై ఓవర్ నిర్మాణం కోసం కేంద్ర రైల్వే సహాయం మంత్రి సోమన్న గారిని స్వయంగా ఈ ప్రాంతానికి పిలిపించి ప్రజల సమస్యను విన్నవించామన్నారు .అతి త్వరలో వాటి పరిష్కారానికి తగిన నివేదికలు వెంటనే ఇవ్వాలని సంబంధిత రైల్వే అధికారులకు మంత్రి సోమన్న ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రజలకు వెల్లడించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ..కొత్తచెరువు ప్రధాన పట్టణం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లోనే కోటి 18 లక్షలతో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. అదేవిధంగా మండలంలో రూ.3 కోట్ల 18 లక్షలతో గ్రామాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. అంతేకాకుండా మండలంలో 69 లక్షలతో



గోకులం మీని షెడ్లు నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. కొత్తచెరువు బుక్కపట్నం పుట్టపర్తి మూడు మండలాలకు సుమారు 120 గ్రామాలకు తాను 2014 నుంచి 2019 వరకు మంత్రిగా ఉన్నప్పుడు త్రాగునీటి పరిష్కారానికి 140 కోట్ల పైగా నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాధ, పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు మండల టిడిపి కన్వీనర్ రామకృష్ణ టిడిపి సీనియర్ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి లక్ష్మీనారాయణ, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, జన సేన పూల శివ ,బిజెపి దివ్య తేజ ,శేషాద్రి నాయుడు, టీడీపీ మహిళా నాయకురాలు రాధమ్మ, గ్రామవార్డు సభ్యులు కవిత, కొత్త చెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇందిరా , మండల ఇన్చార్జి తాహసిల్దార్ బాలాంజనేయులు, ఎంపీడీవో నటరాజ్, వైద్యాధికారి అశ్వర్థ కుమార్, ఎంఈఓ రెడ్డప్ప , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఓబులేసు, పంచాయతీరాజ్ ఏఈ నాగరాజు, ట్రాన్స్ కో ఏఈ వెంకటేష్ నాయక్ ,హౌసింగ్ ఏఈ సుమన్ నాయక్ పంచాయితీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ అధికారి నటరాజ్, మత్స్యశాఖ అసిస్టెంట్ సెక్రటరీ మురళి ,సచివాలయ ఉద్యోగులు సిబ్బంది కొత్త చెరువు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించాలి

**అనంతపురం రూరల్, మేజర్ న్యూస్ :** వక్ఫ్ సవరణ బిల్లును రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించాలని ఇన్సాఫ్ నగర కార్యదర్శి ఖాజా హుస్సేన్ కోరారు. మంగళవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో ఇందాకల సమావేశంలో ఖాజా హుస్సేన్ మాట్లాడుతూవక్ఫ్ సవరణ బిల్లుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఆమోదం కల్పించటం విచారకరమన్నారు. జేపీసీలోని ఎంపీలు మొత్తంగా 44 సవరణలు సూచించగా.. అందులో 14 సవరణలను అంగీకరించిన కమిటీ.. వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోద ముద్ర వేసిందన్నారు. అయితే అధికార కూటమి ఎంపీలు సూచించిన సవరణలు మాత్రమే ఆమోదం పొందాయని.. ప్రతిపక్ష ఎంపీలు సూచించిన సవరణలను తిరస్కరించారు.. విపక్ష నేతల తీవ్ర విమర్శలు పరిగణలోకి తీసుకోకపోవటం అన్యాయం అని తెలిపారు. ప్రతిపాదిత బిల్లు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. ఓటర్లను మత ప్రాతిపదికన విభజించేలా దీన్ని రూపొందించారు. వక్ఫ్ బిల్లులో చాలా ప్రమాదకరమైన సవరణలు ఉన్నాయని అన్నారు.వక్ఫ్ బోర్డు ఉమ్మడి జాబితాలో ఉన్నందున రాష్ట్రాల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు .భారతీయ జనత పార్టీ (బిజెపి) విధానాలు హిందువులకు కూడా అనుకూలంగా లేవు మరియు కులాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నాయి. దేవాలయాలు, మసీదులు, చర్చిల ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చట్టం రావాల్సిన అవసరం ఉందన్నారు.అన్ని ప్రతిపాదిత సవరణలు మరియు వాటి ఉప-విభాగాలు వక్ఫ్ ఆస్తుల స్థితిని నాశనం చేయడానికి మరియు




తారుమారు చేయడానికి రూపొందించబడ్డాయని తెలిపారు. వక్ఫ్ బోర్డు నియంత్రణ్వానికి వ్యతిరేకంగా బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు-2024ను ఆగస్టు 08న కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు లోక్సభలో ప్రవేశపెట్టారు. ముందుగా ఈ బిల్లును శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టాలని భావించినప్పటికీ, వివరణాత్మక పరిశీలన కోసం మరింత గడువు పెంచారు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాల్లో ఈ బిల్లు ఆమోదం పొందే అవకాశం ఉంది. కాబట్టి మైనారిటీలకు ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పెద్ద పీట వేస్తుందని మాట ఇచ్చిన చంద్ర బాబు , రానున్న వక్ఫ్ సవరణ బిల్లును కూటమి ప్రభుత్వం తప్పక వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు .కేరళ రాష్ట్రం అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే బిల్లును వ్యతిరేకించిన విషయం విదితమే . ఈ సమావేశంలో ఇన్సాఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు అల్లి పీరా, అధ్యక్షులు చాంద్ బాషా పాల్గొన్నారు.

# మండల నూతన కమిటీ ఎన్నిక : భారత విద్యార్థి ఫెడరేషన్

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : (ఎస్ఎఫ్ఐ) బుక్కపట్నం మండలం నూతన కమిటీని నేడు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్, నామాల నాగార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు పవన్ కుమార్ ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా భరత్ మండల కార్యదర్శిగా విష్ణుమండల ఉపాధ్యక్షులు భరతమండల సహాయ మధు నాయకులు విద్యార్థులు ఉన్నారు కార్యదర్శులుగా ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల రాజీలేని ఉద్యమాలు నిత్యం విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేసే విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉండే విద్యా రంగ సమస్యలపై అనేక ఉద్యమాలు చేపట్టడానికి అవకాశం కల్పించిన ఎస్ఎఫ్ఐ నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.





## రవీంద్రనాథ్ ఠాగూర్ మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలను మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలగా చేయాలని ఎస్టియు డిమాండ్

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం రవీంద్రనాథ్ ఠాగూర్ మున్నిపల్ ప్రాథమికోన్నత పాఠశాల హిందూపూర్ మున్సిపాలిటీ ను ఉన్నత పాఠశాలగా చేయాలని ఎస్టియు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల హేతుబద్ధీకరణలో భాగంగా రవీంద్రనాథ్ ఠాగూర్ మునిసిపల్ ప్రాథమికోన్నత పాఠశాల నందు (1-5) 82, (6-8) క్లాస్ 94మంది పిల్లలు మరియు 10 తరగతి గదులు కలవు అయితే ఈ పాఠశాలను సౌకర్యాలు కొరత కారణంగా పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చకపోవడం వలన అక్కడ ఉన్నటువంటి విద్యార్థులు నష్టపోతారు. కనుక వెంటనే ఆ పాఠశాలను ఉన్నత పాఠశాలగా చేయాలని అక్కడ ఉన్నటువంటి తల్లిదండ్రులు పాఠశాల యజమాన్య కమిటీ వారందరూ కూడా డిమాండ్ చేయడం జరిగింది. కాబట్టి దయచేసి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధికారులు ఉన్నత పాఠశాలగా చేయాలని ఎస్టియు సంఘం పక్షాన సంఘ పక్షాన జిల్లా విద్యాశాఖ అధికారిని అలాగే కోరడం జరిగింది. అలాగే ఇటీవల మున్సిపల్ ఉపాధ్యాయులకు ఆగిపోయిన ఇంగ్లీష్ మరియు తెలుగు పదోన్నతులను వెంటనే నిర్వహించాలని కోరారు. మరియు వేసవి సెలవుల్లో ఇండక్షన్ ట్రైనింగ్ పై హాజరైన 2018 ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని కోరారు. వేసవి సెలవుల్లో దూరవిద్య పదవ తరగతి పరీక్షా విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు కూడా సంపాదిత సెలవులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమం నందు ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోణంకి చంద్రశేఖర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎం గోపాల్ నాయక్, మండల అధ్యక్షుడు సమీవుల్లా ప్రధాన కార్యదర్శి రాము, జిల్లా కార్యదర్శి వసీం పాల్గొన్నారు.

## బిజెపి నూతన కమిటీ ఎన్నిక.. తాడిపత్రి రూరల్ అధ్యక్షునిగా బి.వి శేషానంద రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామం నందు తాడిపత్రి రూరల్ నూతనబిజెపి మండలాధ్యక్షునిగా బి .వి . శేష నంద రెడ్డి ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జంగం రెడ్డి అంకాల రెడ్డి, మరియు సింగరి లక్ష్మీనారాయణ, రంగనాథ్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు రాంబాబు, పరి సే నారాయణస్వామి, శివ సంజీవ రాయుడు, భోగాతి రామచంద్ర రెడ్డి, సంజీవ రెడ్డి, రాధాకృష్ణ మరియు బూత్ కమిటీ అధ్యక్షులు ఎం నరసింహుడు నాగేశ్వర్ రెడ్డి, కుళ్లాయప్ప, హాజీవలి,సుధాకర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొని నూతన అధ్యక్షులైన బి .వి . శేష నంద రెడ్డి ని శాలువాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అంకాల రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయవలసిందిగా దిశా నిర్దేశం చేయడం జరిగింది.

## ఏకగ్రీవంగా మెడికల్ అండ్ రేపర్జెంటీస్ అసోసియేషన్ ఎన్నిక




హిందూపురం మేజర్ న్యూస్:- పట్టణంలో మంగళవారం నూతనంగా మెడికల్ అండ్ రేపర్జెంటీస్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవంగాఎన్నుకున్నారు, ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మెడికల్ అండ్ రిప్రజెంటీస్ పాల్గొని పాత కార్యవర్గాన్ని రద్దుచేసి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభ్యులు చంద్రశేఖర్ సమక్షము లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. హిందూపురం మెడికల్ అండ్ రేపర్జెంటీస్ అధ్యక్షులుగా జి. సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులుగా రామ్మోహన్, హరికృష్ణ, కార్యదర్శి ఎం రామ్మూర్తి, జాయింట్ సెక్రెటరీ వసీం, లోకేష్ కోశాధికారి మునీర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్ మూర్తి, మహబూబ్ బాషా, ఇర్షాద్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక చట్టాలు, పని విధి విధానాలు గూర్చి చర్చించుకున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# తూతూ మంత్రంగా మున్సిపల్ సమావేశాలు

### -అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైన కౌన్సిలర్లు



రాయదుర్గం, మేజర్ న్యూస్: గత నాలుగేళ్లుగా మున్సిపల్ చేర్మెన్ పొరాళు శిల్ప గ్రూపు రాజకీయాలతో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు రెండు గ్రూపులుగా విడిపోయారు. 32 మంది సభ్యులలో 30 మంది వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు, ఇద్దరు టీడీపీ కౌన్సిలర్లు ఉన్నారు. ఇందులో గత ఎన్నికల్లో 23వ వార్డు కౌన్సిలర్ టీడీపీలో చేరారు. 16 మంది వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు ఆసంతృప్తిగా ఉన్నారు. వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్నంత వరకు తూతూ మంత్రంగా సమావేశాలు నెట్టుకొచ్చినా, ఇద్దరు మున్సిపల్ వైస్ చేర్మెన్ల వర్గం మాత్రం మా వార్డుల్లోని అభివృద్ధి పనులకు చేర్ పర్సన్ అడ్డు పడుతోందంటూ దూరం పాటిస్తూ వచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మున్సిపల్ చేర్పర్సన్ ను అవిశ్వాసంతో దించుతారనే ప్రచారం ఊపందుకుంది. టీడీపీ అధికారంలోకి వచ్చి 7 నెలలు గడిచినా అవిశ్వాసానికి తావివ్వకపోవడంతో మంగళవారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశానికి 15 మంది కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. మున్సిపల్ సమావేశం కూడా 10.30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా 12 గంటల వరకు వేచి చూశారు. ఒక సందర్భం లో కోరం లేక సమావేశం వాయిదా పడుతుందనగా కౌన్సిల్ సభ్యులకు ఫోన్ లు చేసి బలవంతంగా పిలిపించడంతో చివరికి మున్సిపల్ చేర్ పర్సన్ తో కలిసి 17 మంది అయ్యారు. సుమారు గంటన్నర వేచి ఉండి, సమావేశం ప్రారంభించడంతో పలువురిలో అసహనం మొదలైంది. సమావేశానికి దూరంగా ఉన్న మరో వర్గం కోరం లేకుండా ఎలా సమావేశం నిర్వహిస్తారని చర్చించారు. 12 గంటలకు ప్రారంభమైన సమావేశంలో అజెండాలోని 13 అంశాల్లో, రెండు అంశాలను 28వ వార్డు కౌన్సిలర్ గోవిందరాజులు వ్యతిరేకించగా ఆ రెండు అంశాలను వాయిదా వేసి, మిగిలిన అంశాలను ఆమోదించారు. అనంతరం అత్యవసర సమావేశం అంజెడాలోని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైన సమావేశం 45 నిమిషాల్లోనే ముగించడం శోచనీయం.

**ఆవిశ్వాసం పెడతాం: వలిభాష, మున్సిపల్ వైస్ చైర్మెన్**



మున్సిపల్ చేర్పర్సన్ పై అందరూ ఆసంతృప్తిగా ఉన్నారు. మున్సిపల్ సమావేశానికి ముందు ప్రతిసారీ మా వార్డు సమస్యలు చెప్పినా, అజెండాలో పెట్టదు. పట్టించుకోదు. కాబట్టి అవిశ్వాసం పెట్టడానికి వెనకాడం.

**వారింట్లో ముగ్గురు చేర్మెన్లు : శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ వైస్ చేర్మెన్**



కోరం లేకుండా సమావేశం ఎలా నిర్వహిస్తారు. వారింట్లో ఒకరు కాదు, ముగ్గురు చేర్మెన్లు ఉన్నారు. వారు ఏది చెబితే అదే జరుగుతోంది. వారికి కౌన్సిలర్ల సమస్యలు గాని, వార్డుసమస్యలుగాని పట్టడం లేదు. కావున మున్సిపల్ చేర్ పర్సన్ పై అవిశ్వాసం పెట్టాల్సిందే.

**షాడో మీటింగ్ ఊసే లేదు: బండి అజయ్, 12వ వార్డు కౌన్సిలర్**



నాలుగేళ్లలో కౌన్సిలర్లతో సంప్రదించడానికి ఏర్పాటు చేయాల్సిన షాడో మీటింగ్ ఊసే లేదు. ఎవరినీ కలవకుండా, తనకు నచ్చిన వారితో మాత్రం చర్చించి, ఆ అంశాలు అజెండాలో చేర్చడం పరిపాటిగా మారింది. కొన్ని వార్డుల్లో మాత్రం ప్రత్యేకంగా పనులు జరుగుతున్నాయి. ఈ విషయం చాలా సార్లు అడిగినా పట్టించుకున్న పాపాన పోలేదు. నాలుగు సంవత్సరాలుగా ఎంత మంది కౌన్సిలర్లు రెగ్యులర్ గా హాజరవుతున్నారని కూడా పట్టించుకోవడం లేదు.

# అర్హులందరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అర్హులైన బీసీ లందరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు సి. లింగమయ్య డిమాండ్ చేశారు. చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్ర ప్రదేశ్ అనంతపురం జిల్లా చేతి వృత్తిదారుల సమాఖ్య నాయకులు నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో మంగళవారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు సి. లింగమయ్య, నాయి బ్రాహ్మణ రజక గొర్ల మేకలపెంపకదారులు కమ్మరి కుమ్మరి, వడ్రంగి, స్వర్ణకార ఈత కార్మికులు, మత్స్యకారులు, మేదర తదితర చేతి వృత్తిదారుల సమాఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగమయ్య మాట్లాడుతూ. బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైనటువంటి బీసీల అందరికీ సబ్సిడీ లోన్లు ఇవ్వాలని ఈ లోన్లలో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండకూడదని వెబ్సైట్ ఓపెన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైనటువంటి బీసీలందరూ చేతివృత్తిదారులు ఈ లోన్ల కోసం వేయికళ్లతో ఎదురు చూస్తున్నారన్నారు. బీసీల ప్రభుత్వం అని చెప్పుకునే కూటమి ప్రభుత్వం బీసీలకు వెంటనే ఈ రుణాల అందించాలని లేనిపక్షంలో



చేతి వృత్తిదారుల అన్ని సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున బీసీ కార్పొరేషన్ ఎదురుగా ఆందోళన చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో గొర్ల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట్లపోతలయ్య, చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివిహరికృష్ణ, స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బంగారు భాష, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు సి నాగప్ప, నాయి బ్రాహ్మణ వృత్తి దారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు, కుమ్మర్ల శాలివాహన ఉపాధ్యక్షులు గాజులింగప్పగౌరవ అధ్యక్షులు ఈశ్వరమ్మ, నాయి బ్రాహ్మణ నాయకులు నారప్ప, ఆదినారాయణ, రాము, తదితరులు పాల్గొన్నారు.

## మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని హౌసింగ్ బోర్డ్ లో ఉన్న సాంఘిక సంక్షేమ నెం 2 కాలేజీ హాస్టల్ ను జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగ రామాంజనేయులు మంగళవారం సాయంత్రం సందర్శించి విద్యార్థులతో వసతులను అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహార అందిస్తున్నారా, సమస్యలు ఏమైనా ఉన్నాయా విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు.



హాస్టల్లో టాయిలెట్లు మంచినీరు సౌకర్యం బాగా ఉందని, క్రమ శిక్షణతో చదువుకుంటున్నారని, ఎలాంటి అసౌకర్యాలు లేవని విద్యార్థులు నాయకులకు తెలియజేశారు. వంటగది, హాస్టల్లోనూ, టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్ కు సూచించారు.

# ఆంధ్రప్రదేశ్ కాపునాడు సేవాసమితి అనంతపురం నియోజకవర్గ కన్వీనర్‌గా బళ్లారి అనిల్ కుమార్

**– కాపుల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తా.. నూతన కన్వీనర్ బళ్లారి అనిల్ కుమార్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాపునాడు సేవాసమితి అనంతపురం నియోజకవర్గ కన్వీనర్ గా నారాయణపురం కు చెందిన బళ్లారి అనిల్ కుమార్ ను నియమిస్తు కాపునాడు సేవా సమితి జాతీయ అధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ బళ్లారి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. అనంతపురం నియోజకవర్గంలో బలిజ కాపుల సామాజిక వర్గం అత్యధికంగా ఉందని.. కాపు నాడు సేవాసమితి ఆధ్వర్యంలో వారి సమస్యలను పరిష్కరించడంతోపాటు సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాపునాడు నియమ నిబంధనలను అనుసరించి కాపునాడు సేవ సమితి బలోపేతానికి పాటుపడతానని పేర్కొన్నారు. తనపై ప్రగాఢ విశ్వాసంతో ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, అనంతపురం నియోజకవర్గ కాపు నాయకులకు రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బళ్ళారి అనిల్ కుమార్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పట్టపగలు చోరీ

**– బ్యాగు కట్ చేసి పర్సు ఎత్తుకెళ్లిన దుండగులు– లబోదిబోమన్న బాధితురాలు**





**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం దేవుడెరుగు ఎంతో ఆశతో వచ్చే వారి డబ్బులకు మాత్రం ఏమాత్రం భరోసా లేకుండా పోతోంది. కళ్యాణదుర్గం కు చెందిన సావిత్రి అనే మహిళ మంగళవారం తన కూతురికి వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకుంది. ఓపికౌంటర్ లో ఓపి తీసుకునేందుకు వేచి ఉండగా ఆమె బ్యాగును కత్తిరించి ఏకంగా ఆమె బ్యాగులో ఉన్న పర్స్ దొంగిలించారు. అందులో 1500 డబ్బులు ఉన్నాయని తాను తిరిగి గ్రామానికి ఎలా వెళ్లాలి అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో చలించి పోయిన రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వాసిం అక్రమ్ తన వద్ద ఉన్న 300 రూపాయలను అందించి ఆమెను ఆదుకొని మానవత్వాన్ని చాటుకున్నాడు. కనీస కనికరం లేని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సిబ్బంది ఇలాంటి చోరీలు తరచూ చోటు చేసుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

# సీఎం నారాచంద్రబాబునాయుడును కలిసిన జనసేన పార్టీ ఇన్‌చార్జ్

హిందూపురం మేజర్ న్యూస్:–విజయవాడ సెక్రటేరియట్ సీఎం క్యాంప్ కార్యాలయంలోరాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసిన హిందూపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకులు ఉమేష్,ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సారథ్యంలో హిందూపురంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రత్యేకంగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రహదారుల అభివృద్ధి కోసం 89 కోట్లు నిధులు మంజూరు చేయడం చాలా సంతోషమని సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ఆకులు ఉమేష్ కృతజ్ఞతలు తెలిపారు,గత అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులో భాగంగా కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన నందమూరి బాలకృష్ణ విజయానికి జనసేన పార్టీ శ్రేణులు చాలా కష్టపడ్డారు అన్నారు, ఏదైనా నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని ఆకులు ఉమేష్ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు విన్నవించారు, ఇందుకు స్పందించిన సీఎం ఎన్నికల్లో విజయం కోసం కృషి చేసిన జనసేన పార్టీ నాయకులకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని తెలిపినట్లు ఆకుల ఉమేష్ తెలిపారు.



# హిందూపురం ప్రెస్‌క్లబ్‌లో బొమ్మారెడ్డి అవార్డు గ్రహీత షబ్బీర్‌కు ఘన సన్మానం..







**– సన్మాన సభలో సీనియర్ పాత్రికేయులు, నాయకులు**

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక ప్రెస్ క్లబ్ లో ఇటీవల ప్రజాశక్తి సీనియర్ పాత్రియులు షబ్బీర్ కు సంస్థ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పాత్రియుడిగా ఎంపిక చేసి బొమ్మరెడ్డి అవా ర్డును అందించి సత్కరించడం జరిగింది. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో షబ్బీర్ కు సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ప్రెస్ క్లబ్ కార్యదర్శి ప్రశాంత్ అధ్యక్షత వహించారు. ముఖ్య అధిరులుగా టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప ,పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్, సీనియర్ నాయకులు వెట్టప్ప, కౌన్సిలర్లు రాఘవేంద్ర, ఆయూబ్ ఖాన్, దుర్గా నవీన్, అఖిల భారత ఫ్రీడం ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్, సీనియర్ పాత్రికేయులు రాంప్రసాద్, సుధాకర్, ఫణి, చంద్ర శేఖర్ రెడ్డిలు పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతు ప్రశ్నించే వారే పాత్రికేయులని, క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలపై దృష్టి సారించి వాటిపై అధికారులు, అధికార పార్టీ నాయ ఎకులను నిత్యం ప్రశ్నించి ఆ సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలన్నారు. హిందూపురం పట్టణంలో ప్రజాశక్తి విలేకరిగా పనిచేస నా రాష్ట్రస్తాయిలో గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. షబ్బీర్ విద్యార్థి దశ నుంచే విద్యార్థి సంఘంలో పని చేస్తూ విద్యార్థుల ప్రజాసమస్యలపై ఎన్నో ఉద్యమాలను చేపట్టారన్నారు. అదే కోణంలో ప్రజా సమస్యలపై ఎన్నో కథనాలు రాశారు. ముఖ్యంగా తూమకుంట పారిశ్రామిక వాడలో కార్మిక శ్రమ దోపిడి, కాలుష్యం ఇతర సమస్యలతో పాటు ప్రజలు ఎదుర్కోంటున్న ఎన్నో పరిశీలా సత్మక కథనలు విశ్లేషణతో వెలుగులోకి తీసుకోచ్చారు. తన ప్రతిభను గుర్తించి ప్రజాశక్తి సాహితి సంస్థ వారు బొమ్మారెడ్డి అవార్డుతో సత్కరించడం అభినందనీయం అన్నారు. ఇదే విధంగానే పాత్రికేయులందరు ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రత్యేక కథన రూప%శీ%లో వెలుగులోకి తీసుకొచ్చే విధంగా ముందుకు సాగలని సూచించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందించారు. అదే విధంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు షబ్బీర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు అంజనమూర్తి, రమేష్, లక్ష్మి రెడ్డి, అల్లి పీరా , ప్రకాష్, చరణ్, పదీప్, జబివుల్లా, జనార్ధన్, మాళప్ప, దానప్ప, గిరి, గోపాల్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ వాయిదా..

**– తదుపరి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి**

**– అన్ని రకాల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి..**

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**




**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లాలో మొట్టమొదటిసారి నిర్వహించే అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ ఈనెల 31న మంత్రి కొల్లు రవీంద్ర పర్యటన కారణంగా వాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. తదుపరి నిర్ణయించిన తేదీలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31వతేదీన నగరంలోని ఎస్ఎస్బిఎన్ డిగ్రీ కళాశాలలో ఐడి లిక్కర్ కు సంబంధించి న్యూ పాలసీలో భాగంగా నవోదయం కార్యక్రమం నిర్వహించనున్నారని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పాల్గొననున్నారని, ఈ నేపథ్యంలో ఈనెల 31వ తేదీన జరగాల్సిన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు. అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని ఎప్పుడు నిర్వహిస్తామనేది త్వరలో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహించేందుకోసం వివిధ కమిటీలు ఏర్పాటు చేశామని, జిల్లా అధికారులకు డ్యూటీలు వేయడం జరిగిందని, దాని ప్రకారం అధికారులు చక్కగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమానికి సంబంధించి స్టేషనరీ, బ్రోచర్, పోస్టర్, ఫోల్డర్, ఎజెండా కోసం డిపిఓని ఇంఛార్జిగా నియమించామని, అవార్డుల కోసం మార్కెటింగ్ ఎడిని, ఇన్విటేషన్ ఇంచార్జిగా జిల్లా హార్టికల్చర్ అధికారిని, రిసెప్షన్ కమిటీ మరియు ప్రోటోకాల్ కోసం ఏపిఎంఐపి పిడిని, ఫుడ్ కమిటీకి సివిల్ సప్లై డిఎం, వెన్యూ కమిటీకి బిసి వెల్ఫేర్ డిడిని, డయాస్ ఇంఛార్జిగా అనంతపురం తహసీల్దార్ ను, నోట్స్, మెటీరియల్ కంటెంట్ కోసం సిపిఓని, స్టాల్స్ కి హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్డీసి, అకామిడేషన్ కమిటీకి డిఆర్డిఏ పిడి, పార్కింగ్ ఇన్చార్జిగా ఎస్పి, సానిటేషన్ కోసం మున్సిపల్ కమిషనర్, తాగునీటి సరఫరా కోసం ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, డెకరేషన్ మరియు ఫ్లెక్సీ ఇంచార్జిగా డిటిడబ్ల్యూఓ, ఐటీ కమిటీకి డిఐసి ఎన్ఐసి, లైవ్ ట్రాన్స్ఫర్ట్ కమిటీకి డిటిసి, రిజిస్ట్రేషన్ కమిటీకి స్కిల్ డెవలప్మెంట్ అధికారి, తదితరులతో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంచి వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.అనంత బ్రాండ్ ను ఇనుమడించేలా కార్పొరేట్ స్థాయిలో అధికారులు తమకు అప్పగించిన విధులను నిర్వహించాలన్నారు.



సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున, ఆర్డీఓ కేశవ నాయుడు, సిపిఓ అశోక్ కుమార్, స్కిల్ డెవలప్మెంట్, జిల్లా అధికారి ప్రతాపరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జడ్పి డిప్యూటీ సిఈఓ వెంకటసుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డిటిసి వీర్రాజు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, పరిశ్రమల శాఖ ఎడి రాజశేఖర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఎపిసి శైలజ, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, ఉద్యాన శాఖ అధికారి పల్లవి, ఆయా శాఖల అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, హెచ్ఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ఊరు బాగు కోసమే కఠిన నిర్ణయాలు

- కులాలను అడ్డు పెట్టుకొని ఇష్టానుసారం తప్పిదాలు చేస్తే ఊరుకోం
- సామాజిక పింఛన్ల పెంపుతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు
- కదిరి పట్టణ కమిటీ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్:** రేపటి మన పిల్లల బంగారు భవిష్యత్తుతో పాటు కదిరి (ఊరు) బాగు కోసం కఠిన నిర్ణయాలు తీసుకో వాల్సి వస్తోందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణ సమీపంలోని మదనపల్లి రోడ్డులో ఉన్న పీవీఆర్ ఫంక్షన్ హాల్ నందు కదిరి పట్టణ కమిటీ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఐదు సార్లు ఎలక్షన్ చేశానని తెలిపారు. నియోజకవర్గంలో బూతులు వారిగా క్షేత్రస్థాయిలో నాయ కత్వంపై స్పష్టమైన అవగాహన ఉందని పేర్కొన్నారు. ఎన్నికల్లో పట్టణంలోని ఓ ఏరియాలో తనకు మెజార్టీ వస్తే ,మరో ఏరియాలో ప్రతిపక్షానికి మెజారిటీ అధికంగా పొందిన విషయాన్ని కార్యకర్తలు గమనించాలని తెలిపారు. పార్టీ బలంగా ఉన్నచోట మరిన్ని ఎక్కువ ఓట్లు తెచ్చుకునేలా పనిచేయాలని, బలం లేనిచోట పార్టీ పుంజు కొనేలా రాజకీయాలు చేయాలన్నది ప్రతి ఒక్కరు నేర్చుకోవాలన్నారు. పార్టీ మాకేం చేయ లేదని కాకుండా పార్టీకి మీరేం చేశారని ఆలోచనతో మసులుకోవాలని సూచించారు. ప్రజల కోసం, ఊరి బాగు కోసం పనిచేయాలని, నిబద్ధతతో రాజకీ యాల్లోకి వచ్చామే తప్ప ఇది వ్యాపారం కాదని, నాకేమీ రాదని నేనెందుకు చేయాలని ఆలోచనలు మానుకో వాలని కార్యకర్తలకు సూచించారు. అభిమానంతో చెప్తున్నా నని వ్యక్తిగతంగా ఎవరిపై ద్వేషం ఉండదని కేవలం మీ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలల్లో భాగంగా సామాజిక పింఛన్ల పెంపు పై ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కులాలను అడ్డుపెట్టు కొని ఇష్టానుసారం తప్పిదాలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ప్రజా ప్రయోజనాల కోసం ఎంఆర్పిఎస్ నాయకులు ధర్నాలు చేస్తే మేము కూడా సహకరిస్తారని తెలిపారు. బంగారు లక్ష్మణ్ కాలనీతో పాటు దేవానంద్ కాలనీలో జరిగిన భూ అక్రమాలు, భూదందాలపై విచారణకు ఆదేశించామని ఎమ్మెల్యే తెలిపారు. కుల, మతాల పేరు చెప్పుకొని రాజకీయాలు చేసే వాళ్లకి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇలాంటి రాజకీయాల్లో మార్పుకు నాంది పలకడానికి రాజకీయాల్లో కొనసాగుతున్నామన్నారు. అలాంటి వారికి ప్రజా స్వామ్య బద్దంగానే సమాధానం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నాలు చేసినా, మందకృష్ణ మాదిగతో పాటు రాష్ట్ర ముఖ్య మంత్రి దగ్గరకు కానీ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడితోపాటు జాతీయ బిజెపి అధ్యక్షుడితో అయినా మాట్లాడే శక్తి సామర్థ్యాలు మాకు ఉన్నాయన్నారు. మీ బెదిరింపులకు, ఉడత ఊపులకు బెదిరేది లేదని, అలాంటి రాజకీయాలకు కాలం చెల్లిందని తీవ్రంగా హెచ్చరించారు. ప్రతిపక్షాలు అబద్ధాలు చెప్పి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించి ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఇచ్చిన హామీలు విస్మరించకుండా నెరవేరుస్తామని చెప్పిన మాటలను వైసిపి నాయకులు వక్రీకరించి విష ప్రచారం మొదలుపె ట్టారని ఆరోపించారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ఇంటి పట్టాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు స్థలం ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు ఉచితంగా ఇసుకను అందిస్తున్నా మని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మహిళా నాయకురాలు పర్వీన్ భాను, వాల్మీకి అనిల్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా,ఎం.ఎన్ ఫయాజ్, చంద్రశేఖర్, ఇతర నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# భూ కబ్జాదారుల ఆగడాలు మితిమీరాయి

- చర్యలు తీసుకోకపోతే ఉద్యమిస్తాం - హెచ్చరించిన బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఇళ్లు లేని నిరుపేదలందరికీ సొంత ఇల్లు నిర్మించాలన్న సంకల్పం తో ప్రభుత్వాలు కొనుగోలు చేసిన లే ఔట్ లో భూ కబ్జాదారుల ఆగడాలకు బ్రేకులు వేసి , చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు అధికారులను డిమాండ్ చేశారు. లే అవుట్లలో జరుగుతున్న ఆక్రమణలపై ఆయన తీవ్రంగా స్పందించారు. పార్టీ నాయకుల తో కలిసి మల్లాపురం లే అవుట్ ను మ్యాప్ మరియు జాబితా పట్టుకుని పరిశీలించిన అనంతరం ఆయన మీడియా తో మాట్లాడారు. అక్రమార్కుల ఆక్రమణల ద్వారా ఇళ్ల నిర్మాణాల ఆశయాలు నీరు కారుతున్నాయన్నారు. రాయదుర్గం పట్టణ శివారు ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంటి స్థలాల కోసం వందల ఎకరాల భూములు కొనుగోలు చేసి ఇళ్లు లేని వారికి స్థలం తో పాటు ఇళ్ళు కేటాయించారని తెలిపారు. పట్టాలు పొందిన లబ్దిదారులు అప్పట్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదు. దీంతో స్థలాలు ఖాళీగా మిగిలిపోయాయన్నారు. దీన్నే ఆసరాగా చేసుకొన్న వివిధ పార్టీల నాయకులు భూ కబ్జాదారులుగా మారుతూ ప్రభుత్వ స్థలాలను అమ్మకాలు చేపట్టి సొమ్ము చేసుకోవడం పై మండిపాటు ప్రదర్శించారు. అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వకుండా ఖాళీగా ఉన్న స్థలాలను కబ్జా చేస్తూ సొమ్ము చేసుకోవడం పై ఆగ్రహించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కౌన్సిలర్లు గా కొనసాగిన కొంతమంది కౌన్సిలర్లు ప్రస్తుత వైఎస్ఆర్సిపి పార్టీలో కౌన్సిలర్ గా కొనసాగుతూ లే అవుట్ల లోని వందలాది ఫ్లాట్లను అక్రమంగా అమ్ముకుంటూ రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని ఆరోపించారు. అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించకపోతే భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలతో కలిసి ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ విషయమై స్థానిక తాసిల్దార్ నాగరాజుకు ఫోన్ చేయగా తాను మీటింగ్లో ఉన్నట్లు నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నాడని విమర్శించారు. ఫిబ్రవరి 10వ తేదీలోగా కమిటీలు ఏర్పాటుచేసి భూ కబ్జాలను గుర్తించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పేదలకు ఇంటి స్థలాలు కేటాయించేందుకు బాధ్యత వహిస్తానంటూ రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి చెప్పినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ఉలుగప్ప , రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో కుళ్ళిపోయి పురుగులు పట్టిన గుడ్లు..



మడకశిర మేజర్ న్యూస్:బాలింతలు గర్భిణీలు చిన్నారులకు పౌష్టికాహారంగా నాణ్యమైన గుడ్లను అందించాల్సిన అంగన్వాడి కేంద్రాలు కుళ్ళిపోయి పురుగులు పట్టిన గుడ్లను అందిస్తున్న ఘటన సత్యసాయి జిల్లా మడకశిర మండలం గౌరీపురం గ్రామంలో చోటు చేసుకుంది దీనికి సంబంధించిన వివరాలు..ఎ,ఆర్,రొప్పం అంగన్వాడీ కేంద్రం నుండి పాలు గుడ్లు గౌరీపురానికి సరఫరా చేశారు ఆ గుడ్లలో పురుగులు కనిపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు.ఈ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లేనందున పక్క గ్రామం నుండి అంగన్వాడీ కార్యకర్తలు వచ్చి నెలకు ఒకసారి పాలు గుడ్లు ఇతర సరుకులు ఇచ్చి వెళ్తుంటారు ఇదే గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఉన్నట్లయితే ఈ పురుగుల గుడ్ల పరిస్థితి ఉండేది కాదని గ్రామ ప్రజలు తెలియజేశారు.

## నర్సింగ్ చదువుకున్న యువతీ, యువకులు విదేశీ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగ పరచుకోవాలి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యం లో, స్థానిక విజ్ఞాన్ నర్సింగ్ కళాశాల, జగరాజ పల్లి, పుట్టపర్తి యందు %దీూఎ% నర్సింగ్ అభ్యసిస్తున్న విద్యార్థినులకి స్కిల్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాము ద్వారా అందిస్తున్న అవకాశాలను, వాటి ఆవశ్యకత మీద అవగాహన సదస్సు ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి శ్రీ బండ్ల హరికృష్ణ హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సు లో స్కిల్ ఇంటర్నేషన్ ప్రోగ్రామ్ ద్వారా GNM, BSc Nursing, MSc Nursing పూర్తి చేసిన విద్యార్థినులకు అందిస్తున్న ఉచిత శిక్షణల గురించి, మరియు గల్ఫ్ దేశాలలో అందిస్తున్న డైరెక్ట్ ప్లేసెమెంట్స్ తో పాటుగా, APSSDC ద్వారా నిర్వహిస్తున్న ఉద్యోగ మేళా ల ప్రముఖ హాస్పిటల్స్ లో ఉన్నటువంటి ఉద్యోగం అవకాశాల గురించి క్లుప్తంగా వివరించారు అలాగే %ూవీజూూా% ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నర్సింగ్ పూర్తి చేసిన వారికి అందిస్తున్నటువంటి విదేశీ ఉద్యోగాల పైన మరియు వారికి జెర్మనీ లాంగ్వేజ్ పై శిక్షణ ఇచ్చి, ఏ విధంగా ఉద్యోగాలు కల్పిస్తున్నారో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మనోరంజని గారు, శ్రీ చైతన్య, సీడాప్ కోఆర్డినేటర్ శ్రీ ఆంజనేయులు కళాశాల సిబ్బంది, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి - ఎస్టియు డిమాండ్

బుక్కపట్నం మేజర్ న్యూస్ : హిందూపూర్ మున్సిపల్ పరిధిలోని రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరించాలని ,అలాగే ప్రస్తుతం బీఈడీ చేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు టీచింగ్ ప్రాక్టీస్ కొరకు అనుమతించాలని ,2018 డిఎస్సి ఉపాధ్యాయులు ఇండక్షన్ ట్రైనింగ్ కు హాజరు అయినందుకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని, ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న మోడల్ ప్రైమరీ పాఠశాలలన్నింటికీ పిఎస్ హెచ్ఎం పోస్ట్ మంజూరు చేయాలని, అలాగే అన్ని మేనేజ్మెంట్లో వాయిదా పడిన ఇంగ్లీషు, తెలుగు పోస్టుల పదోన్నతులు చేపట్టాలని ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఏడి రామకృష్ణ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి గోపాల్ నాయక్ ,హిందూపూర్ అధ్యక్షులు షమీవుల, ప్రధాన కార్యదర్శి రాము, జిల్లా కౌన్సిలర్ వసీం ,పుట్టపర్తి ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, మరియు బుక్కపట్నం జిల్లా కౌన్సిల్ మెంబర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు : ఆర్డీవో

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** భూ వివాదాలు, రస్తా వివాదాలపై బాధితులు జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగే లా చర్యలు తీసుకుంటామని అర్హులకు ఇబ్బందులు లేకుండా తగు రక్షణా కల్పిస్తామని ఆర్డిఓ మహేష్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ముక్తా పురం గ్రామానికి చెందిన ఇల్లే పెద్దన్న అనే రైతు తన భూ సమస్యల పరిష్కరిం చాలంటూ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారని ఆ ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపామ న్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు సంబంధిత భూమి వివరాలు పరిశీలించి, హద్దులు ఏర్పాటు చేసి బాధితునికి న్యా యం జరిగేలా చర్యలు తీసుకోవాలంటూ తాసిల్దార్ నారాయణ స్వామికి ఆదేశాలు జారీ చేశామన్నారు. పరిశీలన సమయంలో బాధితుడు తెలిపిన వివరాలను పరిశీలిం చడం జరిగిందని వివాదాల సృష్టిస్తున్న వారు సమయానికి అక్కడికి రాకపోవడం తో వీటిపై తగు దర్యాప్తు నిర్వహించి నివేదిక అందజేయాలని ఆదేశించామన్నారు. అలాగే రాఘవ పల్లిలో నెలకొన్న రాస్తా వివాదం పై గ్రామస్తులతో చర్చించి వివా దాన్ని పరిష్కరిం చామని, తిరిగి వివాదాల సృష్టించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కొడవం డ్లపల్లి లోని ప్రభుత్వ



ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపా ధ్యాయుల హాజరు పట్టిని పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యా ర్థులకు ఎప్పటిక ప్పుడు అందిం చాలన్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని, రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఉత్తీర్ణతా శాతం సాధించడానికి పక్కా ప్రణాళికలు అమలు చేయాలని ఉపాధ్యా యులకు సూచిం చారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి కావాల్సిన వసతుల గురించి విద్యార్థుల నుండి ఆరా తీశారు.

# ఎన్నికల డ్యూటీ సర్టిఫికెట్లపై అధికారులకు విన్నవించినా ప్రయోజనం శూన్యం..

**– ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం**

నల్లమాడ, మేజర్ న్యూస్ : 2024 సాధారణ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధులకు హాజరైన ఎన్నికల సిబ్బంది డ్యూటీ సర్టిఫికెట్ల జారీ లో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఈ విషయాన్ని సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కి వినతి పత్రం అందజేసిన చర్యలు శూన్యమని ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం నాయకులు . జిల్లా అధ్యక్షులు బడా హరి ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షులు, ఏ వరదారెడ్డి లు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల విధులలో నిద్దతగా పని చేసిన సిబ్బందికి ఆ రోజే జారీ చేయాల్సిన డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వకపోగా వాటికోసం అనేక మార్లు ఆర్డీవో కార్యాలయం జిల్లా కార్యా లయంలో చుట్టూ అనేక మార్లు తిరిగి తమకు న్యాయం చేయాలని విన్నవించుకున్న ప్రయోజనం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల విధుల్లో పెనుగొండ , పుట్టపర్తి నియోజ కవర్గం లో పనిచేసిన వారికి పి ఓ, ఏపీఓ లకు ఇవ్వడం జరిగిందన్నారు. ఏపీవో లకు ఇవ్వలేదన్నారు. అయితే మిగిలిన ప్రాంతాల్లో ఎన్నికల విధులు నిర్వహించిన పీవోలు ఏపీవోలుకు డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల డ్యూటీ సర్టిఫికెట్లు కోసం సంబంధిత శాఖ అధి కారులు నిర్లక్ష్య ధోరణి అవలంబించి ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగుల పట్ల చులకన భావనతో అధికారులు చూస్తున్నారని వారు పేర్కొన్నారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయితే సంబంధిత అధికారులు ఎవరైతే డ్యూటీ చేశారో వారి వద్ద నుంచి అందరి సంతకాలు తీసుకుని రమ్మని ఆదేశాలు జారీ చేస్తున్నారని ఇది తగదని పేర్కొన్నారు. సంతకాలు చేసిన రిజిస్టర్ వారి వద్ద వుంటుందని దాన్ని పరిశీలించి డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వాలని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు రావలసిన డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సంబం ధిత కార్యాలయం వద్ద ఎన్నికలలో విధులు నిర్వహించిన సిబ్బందితో కలిసి ఉద్యమించడానికి సిద్ధమవు తామని పేర్కొన్నారు. వీటిపై అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరారు

# ప్రకృతి వ్యవసాయ పంటలను సందర్శించిన శ్రీలంక బృందం

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి, పెద్దపప్పూరు మండలాల్లో శ్రీలంక నుండి 12 మంది ప్రతినిధి బృందం మంగళవారం పర్యటించడం జరిగింది. రైతు సాధికార సంస్థ ఈ. వి. సి టీ .విజయకూమార్ ,సి టీ ఐ ఓ ,డీపీఎం వి .లక్ష్మా నాయక్ ఆదేశాల మేరకు జిల్లా ఏపీసీన్ఫ్ సిబ్బంది హాజరై ముచ్చకోట గ్రామంలో రామాంజనేయులు చిని మోడల్, యేదుభూషన్ అరటి మోడల్ ను సందర్శించి రైతుల అనుభవాలను చర్చించడం జరిగింది. అలాగే వరదాయపల్లి గ్రామంలో వెంకట్రాముడు అరటి మోడల్,ఎటిఎం మోడల్ , వెంకటలక్ష్మి శెనగ మోడల్ సందర్శించి రైతుల అనుభవాలను తెలుసుకోవడం జరిగింది. అలాగే యర్రగుంటపల్లి గ్రామంలో నరేష్ రెడ్డి అంజురా మోడల్, నారాయణ రెడ్డి నిమ్మ,మునగ మోడల్, వెంకటనారాయణ సీతాఫలం మోడల్ ను సందర్శించి రైతుల అనుభవాలను అడుగుతూ దిగుబడి వివరాలను క్లుప్తంగా వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సిబ్బంది ఎ. ఓ కృష్ణ చైతన్య, నరేంద్ర, అనురాధ, శ్రీలంక టీం , స్టేట్ టీం, డివిజన్, రైతులు,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# బాలికల స్వీయ రక్షణ చర్యలపై అవగాహన కల్పించిన సీడీపీఓ



నార్పల,మేజర్ న్యూస్ :బాలికలు ప్రస్తుతం సమాజంలో చోటు చేసుకుంటున్న ధారణ ఘటన పట్ల అవగాహన భవిష్యత్తులో తమను తామే రక్షించుకొనేటట్లు అవసరమైన చర్యలపై అవగాహన కలిగి ఉండాలని నార్పల సీడీపీఓ భారతి తెలియజేశారు.నార్పల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలికలకు స్వీయ రక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, సహాయ కలెక్టర్ వినూత్న ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.స్వీయ రక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మనోధైర్యం కలిగి ఉండాలని తెలిపారు. బాలికలు తమను తామే రక్షించుకోవడంలో అవసరమైన మెళుకువలు నేర్చుకొని వీటిని అధిగమించాలని అవగాహన కల్పించారు. మనోధైర్యంతో ఎదుర్కొని తమ భవిష్యత్తును ఆనందమయం చేసుకోవాలని కోరారు.చదువుపై దృష్టి సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలప్ప, షేక్షావలి,ఐసిడిఎస్ సూపర్ వైజర్లు మధుమాలిని, సునాలిని,ఎంఈఓ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# వసూళ్లు అధికం.. సౌకర్యాలు శూన్యం..

**– అభిమానాన్ని అడ్డుపెట్టుకొని సొమ్ము చేసుకుంటున్న ఎస్వి థియేటర్‌పై చర్యలు తీసుకోవాలి**

**– తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన బాధితుడు సుంకన్న**

తాడిపత్రి మేజర్ న్యూస్: సినిమా ప్రేక్షకుల అభిమానాన్ని అడ్డుపెట్టుకొని అధిక ధరల కు టికెట్లువసూలు చేస్తూ కనీస సౌకర్యాలు కల్పించని దుస్థితి పట్టణంలోని ఎస్.వి థియేటర్ (దాదా థియేటర్) లో కనిపిస్తుంది. ప్రభుత్వ నిబంధనలు మాకు వర్తించవు, ప్రేక్షకుల సౌకర్యాలు మాకు అవసరం లేదు అంటూ ఎస్. వి థియేటర్ యాజమాన్యం వ్యవహరిస్తున్నారు. కనీసం సినిమాకు వచ్చిన ప్రేక్షకుల వాహనాల పార్కింగ్ కూడా లేని దుస్థితి. కుటుంబ సమేతంగా సినిమా వెళితే కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. కొత్త సినిమాల పేరుతో అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తూ ప్రేక్షకుల ముక్కు పిండి వసూలు చేస్తూ అక్రమ సంపాదనతో ఆనందిస్తున్నారు. అలాగే కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ ను వినియోగదారులకు విక్రయిస్తూ ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. టాయిలెట్ల విషయానికి వస్తే నిర్వహణలోపంతో అత్యంత ఇరుకుగా తలుపులు లేని బాత్రూంలు దుర్వాసనతో వెదజల్లుతున్నాయి. వాటిని వినియోగించుకోవాలంటే నరకం చూడాల్సిందే. ఇదేమిటని ప్రశ్నిస్తే మా థియేటర్ సౌకర్యాలు ఈ విధంగానే ఉంటాయి, ఇష్టమైతే ఉండండి లేదంటే వెళ్లిపొండి అని నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారు. థియేటర్ యాజమాన్యపు నిర్లక్ష్యపు సమాధానాలు విని విసుగు చెందిన పట్టణ పౌరుడు కన్నా మంగళవారం తాడిపత్రి తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు థియేటర్‌ను పరిశీలించి వినియోగదారులకు సౌకర్యవంతమైన వసతులు కల్పించేలా థియేటర్లపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సిజి ప్రాజెక్టు బాలికల గురుకుల పాఠశాలలో 42 మంది విద్యార్థినిలకు మంగళవారం కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు లోకేశ్వర్ రెడ్డి, ధర్మరాజు ఆధ్వర్యంలో విద్యా ర్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆప్తాల్మిక్ అధికారి గణేష్ రెడ్డి మాట్లాడుతూ 456 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా 42 మంది పిల్లలకు దృష్టి లోపం ఉన్నదని గుర్తించి ఉచితంగా కంటి అద్దాలు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం కదిరి మలేరియా సబ్ యూనిట్ సూపర్వైజర్ మహబూబ్ బాషా సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధర్మరాజు, ప్రిన్సిపాల్ సుస్మిత జోత్స్న, కదిరి మలేరియా అధికారి మహబూబ్ బాషా, వైద్య సిబ్బంది, ఆయుష, ముసల్ రెడ్డి , సుబ్రహ్మణ్యం. పద్మావతి, ఆశా కార్యకర్తలు ముత్యాలమ్మ ,అమరావతి, శివమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఉద్యోగి కృష్ణమూర్తికి ఘన సన్మానం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ టైం స్కేల్ ఉద్యోగి కృష్ణమూర్తిని లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం నుండి పరీక్షలు విభాగానికి బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో విభాగాధిపతి ప్రొఫెసర్ రవీందర్, అకడమిక్ కన్సల్టెంట్ లు, దేవేందర్ రెడ్డి ,సురేష్, విద్యార్థులు సన్మానించారు. 1994లో విధులలో చేరిన కృష్ణమూర్తి 30 సంవత్సరాలుగా టైం స్కేల్ ఉద్యోగిగా యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తున్నాడు. 16 సంవత్సరాల పాటు రిజిస్టార్ ఛాంబర్ లో పనిచేశారు. ఈ సందర్భంగా విభాగాధిపతి రవీందర్ మాట్లాడుతూ మృదుస్వభావిగా అందరితో కలిసిపోయే స్వభావం కృష్ణమూర్తికి ఉందని, మా విభాగంలో చాలా కష్టపడి పని చేశారని కొనియాడారు.



### సుబ్బరాయ సాగర్ డ్యాం కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్..

**తాడిపత్రి మేజర్ న్యూస్:** పుట్లూరు మండలంలో ఉన్నటువంటి సుబ్బరాయుడు సాగర్ డ్యాం కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు మంగళవారం డిమాండ్ చేయడం జరిగినది. పుట్లూరు మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మరియుఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయినా చిరుతల మల్లికార్జున గారు హాజరు కావడం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమిగా ఏర్పడినటువంటి కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే రైతాంగ సమస్యల పైన పూర్తిగా దృష్టి పెట్టి రైతులను ఆదుకుంటామని హామీలు ఇవ్వడం జరిగినది. అదేవిధంగా గత ప్రభుత్వము కంటే మిన్నాగా ప్రతి రైతు కుటుంబానికి కూడా 20వేల రూపాయలు పెట్టుబడి సహాయం కింద ఇస్తామని హామీ ఇవ్వడం జరిగినది ఇచ్చిన హా హామీ ఇంతవరకు ఎక్కడ కూడా అమలు చేయకుండా కాలయాపన చేయడం అదేవిధంగా జిల్లాలో ఉన్నటువంటి ప్రాజెక్టుల తో పాటు పుట్లూరు మండలంలో ఉన్నటువంటి ప్రాజెక్టులను కూడా నింపి చివరాయకట్టు వరకు సాగునీరు అందించాలని రైతాంగాన్ని ఆదుకునే చర్యలు తక్షణమే చేపట్టాలని జిల్లాలో జరుగుతున్నటువంటి రైతు ఆత్మహత్యలు బల్వన మరణాలను నివారించడానికి చర్యలు తీసుకోవాలని ప్రస్తుతం రబీ సీజన్లో రైతులు సాగు చేసినటువంటి పప్పు శనగ పంటను నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని రైతుల పక్షాన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంగా కోరడం జరిగినది. అదేవిధంగా పుట్లూరు మండలంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నటువంటిఆంధ్రప్రదేశ్ రైతు సంఘాన్ని




బలోపేతం చేయడానికి పుట్లూరు మండలంనూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగినదని ఆయన తెలిపారు.మండల అధ్యక్షులుగా ఎన్ గోపాలకృష్ణ ,ప్రధాన కార్యదర్శిగా సత్తార్ గోపాల్ యాదవ్ , గౌరవ అధ్యక్షులుగా టీ బాల గుర్రయ్య ఉపాధ్యక్షులుగా చిన్ని కృష్ణుడు ఎల్లుట్ల ఓబులయ్య, నాగయ్య,లను సహాయ కార్యదర్శి ఏ. చిన్న కుల్లాయప్ప, చంద్రశేఖర్ యాదవ్ తలారి ఓబులయ్య, మండల కమిటీ మెంబర్స్ గా పూజారి కుల్లాయప్ప , బాల నరసింహుడు వీరయ్య అంకిరెడ్డి, ఓబుల్ రెడ్డి, అంజనకులయప్ప, వై కుల్లాయప్ప, ఎస్ కుల్లాయప్ప, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈకార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి నారాయణస్వామి, మరియు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, వ్యవసాయ కార్మిక సంఘం సింగనమల నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ నియోజకవర్గ నాయకులు రామాంజనేయులు, రైతు సంఘం మండల నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైల్వే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఓకు వినతి

### – సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : రైల్వే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఓకు సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ రైల్వే కాంట్రాక్టర్ ప్రభుత్వ గరుసును అనుమతులు లేకుండానే రైల్వే లైన్ నిర్మాణానికి ఉపయోగిస్తున్నారని, విచారణ జరిపి వారి మీద క్రిమినల్ కేసులను నమోదు చేయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గుంతకల్ రూరల్ పరిధిలోని కసాపురం గ్రామ పొలం చెన్నప్ప కొట్టాల రోడ్ క్రాస్ దగ్గర ప్రభుత్వ గర్సుగుట్టను రైల్వే కాంట్రాక్టర్ అప్పారావు తిమ్మనచర్ల రైల్వే స్టేషన్ నుండి జానకమ్మ హెూటల్ వరకు రైల్వే లైన్ లూప్ లైన్ నిర్మాణానికి గత 15 రోజుల నుండి ప్రతిరోజు హిటాచితో 10ట్రాక్టర్ల ద్వారా గరుసును రవాణా చేస్తూ లక్షలాది రూపాయలు విలువచేసే గరుసును అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండానే యదేక్షగా రైల్వే నిర్మాణానికి ఉపయోగించడం జరుగుతున్నది. జాతీయ రహదారి రోడ్డు ప్రక్కనే నుండే ప్రభుత్వ గరుసును ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్న రెవెన్యూ అధికారులు తమకు ఏమి పట్టనట్టుగా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతున్నది. రైల్వే కాంట్రాక్టర్ కు రెవెన్యూ అధికారులు పూర్తి సహకారాన్ని అందిస్తున్నారని అందుకే అంత



బహిరంగంగా ప్రభుత్వ గరుసును రవాణా చేస్తున్నాడని తెలుపుతున్నామన్నారు. కావున ఇప్పటికైనా తమరు వెంటనే స్పందించి అక్రమంగా ప్రభుత్వ స్థలంలోని గరుసును తవ్వకాలు చేస్తున్న హిటాచిని, వాహనాలను సీజ్ చేస్తూ, రైల్వే కాంట్రాక్టర్ అప్పారావు మీద క్రిమినల్ కేసులను నమోదు చేయించాలిని డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, ఐఎఫ్‌టియు కమిటీ సభ్యులు నారాయణ, విశ్వనాథ్, సద్దాం, భాష, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## బహుమతులు పంపిణీ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గౌనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటవీశాఖ అధికారులు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో పాల్గొని ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మంగళవారం ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రియాజ్ సహకారంతో బుక్కపట్నం ఫారెస్ట్ రేంజ్ అధికారిని ఎస్. యామిని సరస్వతి పంపిణీ చేశారు.ఫారెస్ట్ రేంజ్ అధికారిని ఎస్. యామిని సరస్వతి మాట్లాడుతూ అడవికి నిప్పు పెట్టడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. అందుకే విద్యార్థి దశ నుంచి ఆడవుల ను సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరూ పాటించి తల్లిదండ్రులు, బంధువులకు తెలియజేయాలని ఆమె తెలియజేశారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పుట్టపర్తి వి. చంద్ర నాయక్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండకమర్ల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె. రామక్రిష్ణ, గంగిరెడ్డిపల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె.రాహుల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమిటీ చైర్మన్ మావిటి రాజేష్, మల్లెల రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం రాజగోపాల్ చికిత్సకు అండగా నిలిచిన మంత్రి

ధర్మవరం మేజర్ న్యూస్:– అనారోగ్యంతో బాధపడుతున్న ముదిగుబ్బ మండలానికి చెందిన బిజెపి నాయకుడు, ప్రముఖ సామాజికవేత్త గడ్డం రాజ గోపాల్ చికిత్స కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అండగా నిలిచారు. గత కొన్ని నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రాజగోపాల్ పరిస్థితిని చూసిన మంత్రివర్యులు అతనిని బసవతారకం ఆసుపత్రిలో దగ్గరుండి చేర్పించారు. ఆసుపత్రిలోని వైద్యులతో నిత్యం సంప్రదిస్తూ రాజగోపాల్ ఆరోగ్య పరిస్థితి గురించి మంత్రి గారు ఆరా తీస్తున్నారు. రాజగోపాల్ కు మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులకు ఆయన సూచించారు.

## శ్రీ శివకృష్ణ సాయి వృద్ధాశ్రమంలో సంగటి సాయి వీక్షిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



తాడిపత్రి మేజర్ న్యూస్:తాడిపత్రి పట్టణానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు ఎస్వీ. రవీంద్రా రెడ్డి,ఎస్. వరలక్ష్మి దంపతుల కుమారుడు సంగటి సాయి వీక్షిత్ రెడ్డి 18వ పుట్టినరోజు వేడుకలు శ్రీనివాసపురంలోని శ్రీ శివకృష్ణ సాయి వృద్ధాశ్రమంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయి వీక్షిత్ రెడ్డి తాతగారైన సంగటి వీరారెడ్డి ఆశ్రమంలోని వృద్ధులకు భోజనాలు వడ్డించారు. అనంతరం వృద్ధులు సాయి వీక్షిత్ రెడ్డి ని ఆయురారోగ్యాలతో, సకల సంతోషాలతో భగవంతుని ఆశీర్వాదం ఉండాలని వారు వేడుకున్నారు.

# ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### – స్కూల్ పిల్లల బస్సుల.... లేక యమపాశాలా ?
### – ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్లు ఆర్టీవో ఎన్‌వి రాజా బాబుకు వినతి పత్రం అందజేత
### – ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వి వినోద్ కుమార్

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్ ఆర్టీవో ఎన్ వి. రాజా బాబుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వి.వినోద్ కుమార్ మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలంలో ఉన్నటువంటి ఎస్.ఎఫ్.ఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతూ అదే విధంగా ఇష్టానుసారంగా ఎన్నో సంవత్సరాల నుండి వేళ్ళకు వేలు ఫీజులు వసూలు చేస్తూ అదే విధంగా ఇష్ట రాజ్యాంగ విద్యార్థులు అదేవిధంగా అక్కడ ఉన్నటువంటి తల్లిదండ్రుల దగ్గర కూడా దౌర్జన్యం చేయడం జరుగుతోంది. మనం చూసుకుంటా ఉంటే కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు గుంతకల్, గుత్తి,



చైతన్య, నారాయణ, భాష్యం, మాసినేని, మహర్షి, కృష్ణవేణి, అదేవిధంగా విజ్ఞాన్, సక్సెస్ ప్లే స్కూల్, విజ్ఞాన జ్యోతి, ఇలా ఎన్నో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఉన్నా కూడా ఇప్పటి వరకైనా కూడా పట్టించుకోని వైనంలో ఉన్నటువంటి అధికారులు అదేవిధంగా ఆర్టీవోలు ఇప్పటికైనా రెండు కళ్ళు తెరుచుకొని విద్యార్థి యొక్క జీవితాలను బలి చేయకుండా ప్రతి ఒక్క ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల బస్సులను అదేవిధంగా స్కూల్ ల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాము లేనిపక్షంలో నా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకి శ్రీకారం చుడుతామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు రోహిత్ కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు శేక్షావలి, పట్టణ నాయకులు రాజు, పులి తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.